విలేఖరులు
కావలెను
రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు
బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ
స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా
రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 253 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | గురువారం 17 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 253 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 17 THUSDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# ఇస్రో గుర్తించింది.. మీకు కన్పించలేదా?

## పంట వ్యర్థాల దహనంపై సుప్రీం సీరియస్



దిల్లీ: పంట వ్యర్థాల దహనం విషయంలో పంజాబ్ , హరియాణా ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు తీవ్ర అసహ నం వ్యక్తంచేసింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆ రాష్ట్రాలు ఎలాంటి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడింది. ఈవిషయంలో తాము గతంలో జారీ చేసిన ఉత్తర్వులను పాటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించింది. ఎన్సీఆర్ పరిధిలో కాలుష్య నియంత్రణ కోసం కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశాలను ఉల్లంఘి స్తున్నారంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. (మిగతా 4వ పేజీలో)

# ఉచిత ఇసుక విధానంపై ఫిర్యాదులు.. సీఎం చంద్రబాబు ఆగ్రహం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుక అందుబాటులోకి తీసుకొస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ఎన్నికల ముందే ప్రజలకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత ఇసుక అందిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పుడు ఇసుక పంచాయితీ మొదలైయ్యింది. ఉచిత ఇసుక విధానంపై అనేక ఫిర్యాదులు రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొంతమంది మంత్రులపై మండిపడ్డారని తెలిసింది. అమరావతిలో బుధవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులకు క్లాస్ పీకారని తెలిసింది. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక విధానం పై ఏం జరుగుతోంది అంటూ కొంతమంది మంత్రులను ప్రశ్నించారని తెలిసింది. ఉచిత ఇసుక విధానంపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ ఫిర్యాదుల్లో అధికార పార్టీ నాయకులపైన ఆరోపణలు ఉన్నాయని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకి



చెప్పారని తెలిసింది. ఉచిత ఇసుక విధానం అమలు చేసే విషయంలో మీరు ఏం చేస్తున్నారని, ఎమ్మెల్యేలతో మీరు ఎందుకు చర్చలు జరపలేదని, ఇంత జరుగుతున్నా మీరు నా వరకు ఎందుకు తీసుకురాలేదని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. వారం రోజుల్లో మార్పు రాకపోతే నాలోనే మార్పులు వస్తాయని, ఎవరనీ ఉపేక్షించేది లేదని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారని తెలిసింది. జగన్ ప్రభుత్వంలో బ్లాక్ మార్కెట్ లో ఇసుకను విక్రయించారని, ఆ సమయంలో ప్రజలు తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారని, ఆ విషయం మీరు మరిచిపోయారా అంటూ సీఎం చంద్రబాబు మంత్రులను ప్రశ్నించారని తెలిసింది. ఉచిత ఇసుక విధానం పై మీరు పద్ధతి మార్చుకోకపోతే పరిస్థితి వేరుగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు కొందరు మంత్రులను హెచ్చరించారని తెలిసింది. ఎవరైనా ఇసుకను సొంతంగా తవ్వుకొని వెళ్తుంటే వాళ్ల దగ్గర ఎలాంటి రుసుము వసూలు చెయ్యకూడదని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు. కొందరు అధికారులు ఆంక్షాల పేరుతో వేధిస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారని తెలిసింది. ఇసుక కొరత రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఆ అధికారులకు మీరే ఆదేశాలు జారీ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు సూచించారని తెలిసింది.

# గోధుమ సహా 6 పంటలకు ఎంఎస్‌పి పెంపు.. కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలివే..

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుకగా 3శాతం డీఏ పెంపునకు ఆమోదం తెలిపింది. అలాగే, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా 'పీఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్‌కు రూ.35వేల కోట్లు ఇచ్చేందుకు ఆమోద ముద్ర వేసింది. రబీ పంట సీజన్‌కు సంబంధించి నాన్-యూరియా ఎరువులకు రూ.24,475 కోట్ల సబ్సిడీకి పచ్చజెండా ఊపింది. 2025-26 మార్కెటింగ్ సీజన్‌కు గాను రబీ పంటలకు కనీస మద్దతు ధరను పెంచింది. క్వింటాల్ గోధుమపై ఎంఎస్‌పీని తాజాగా రూ.150కు పెంచడంతో గతంలో రూ.2275గా ఉన్న కనీస మద్దతు ధర రూ.2425కి పెరిగినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

**ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం దీపావళి బొనాంజా.. డీఏ పెంపు**

ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3శాతం పెంపునకు నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జులై 1 నుంచి దీన్ని అమలు చేయనున్నారు. డీఏ పెంపుతో దాదాపు కోటి మంది ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి కలగనుంది. క్వింటాల్‌కు ఆవాలుకు అత్యధికంగా రూ.300పెంచగా.. క్వింటాల్ పెసరకు రూ.275, శెనగలకు క్వింటాల్‌పై రూ.210, ప్రొద్దుతిరుగుడుకు రూ.140, బార్లీకి రూ.130 చొప్పున పెంచారు. యూపీలోని వారణాసిలో గంగా నదిపై కొత్త రైల్వే కమ్ రోడ్డు వంతెన నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు



కోసం రూ.2,642 కోట్లు వ్యయం చేయనుంది.




# సీఈసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. సీఈసీ, ఉత్తరాఖండ్ అదనపు సీఈవో విజయ్‌కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను ప్రతికూల వాతావరణం కారణంగా అత్యవసర ల్యాడింగ్ చేశారు. వారు ఉత్తరాఖండ్‌లోని మున్సియారీకి వెళ్తుండగా పిథోరాగఢ్ జిల్లాలో ఘటన చోటుచేసుకున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. హెలికాప్టర్‌లో ఉన్నవారంతా సురక్షితంగా ఉన్నారని ఉత్తరాఖండ్ ప్రభుత్వం వెల్లడించింది. హెలికాప్టర్ పర్వత ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో ముందు జాగ్రత్త చర్యగా పైలట్ అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత అధికారుల ప్రయాణం తిరిగి కొనసాగుతుందన్నారు. కాగా 2023 ఆగస్టులో కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా రాజీవ్‌కుమార్ నియమితులయ్యారు. 1984 బ్యాచ్ ఝార్ఖండ్ క్యాడర్‌కు చెందిన రాజీవ్ కుమార్.. గతంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగానూ పనిచేశారు.

# దూసుకొస్తున్న వాయుగుండం.. పలు జిల్లాలకు ఆకస్మిక వరద ముప్పు



అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం 15 కి.మీ వేగంతో దూసుకొస్తోంది. దీని ప్రభావంతో ఇప్పటికే దక్షిణకోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైకి 280 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 320 కిలోమీటర్లు.. నెల్లూరుకు 370 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ తెలిపింది. పశ్చిమ వాయవ్య దిశగా 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని ప్రకటించింది. దీని ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలోని కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5 ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అధికారులు సిద్ధంగా ఉంచారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

# జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం



శ్రీనగర్: జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు. సురిందర్ కుమార్ చౌదరీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హెూదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది. 2014 తర్వాత తొలిసారి జరిగిన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి విజయం సాధించాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ వచ్చింది. ఈ క్రమంలోనే ఎన్సీ శాసనసభాపక్ష నేతగా ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు పిలవాలంటూ ఎన్సీతోపాటు కాంగ్రెస్ నుంచి ఎల్‌జీకి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో ఈ రోజు కొత్త ప్రభుత్వ ఏర్పాటు, సీఎం ప్రమాణస్వీకారానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానించడంతో ఈ కార్యక్రమం జరిగింది.

**వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం: కాంగ్రెస్**

"ప్రస్తుతానికి మేం జమ్మూకశ్మీర్‌లోని నూతన ప్రభుత్వంలో చేరడం లేదు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరించాలని కాంగ్రెస్ బలంగా డిమాండ్ చేసింది. ఆ హెూదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోదీ ప్రచార సభల్లో పదేపదే చెప్పారు. కానీ ఇంతవరకు అది జరగలేదు. దాంతో మేం సంతోషంగా లేము. అందుకే ప్రస్తుతానికి మేం ప్రభుత్వంతో చేరడం లేదు. ఆ విషయంలో మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అని జమ్మూకశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ తారిఖ్ హమీద్ కర్రా వెల్లడించారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్ మూడు మంత్రి పదవులు ఆశించినట్టుగా తెలుస్తోంది. అయితే ఎన్సీ మాత్రం ఒకటే ఇచ్చేందుకు ముందుకువచ్చిందని సమాచారం. దాంతో ప్రస్తుతానికి బయట నుంచే మద్దతు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, తమ రెండు పార్టీల మధ్య అంతా బాగానే ఉందని ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే వెల్లడించారు.



# ఇన్సులిన్ ఇవ్వకపోతే ఆరోజే చనిపోయేవాడిని: కేజ్రీవాల్

దిల్లీ: మద్యం కుభకోణం కేసులో అరెస్టైన ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఆయన భాజపాపై తీవ్ర ఆరోపణలు చేశారు. జైల్లో ఉన్న తనకు ఇన్సులిన్ ఇవ్వకుండా చంపేందుకు భాజపా కుట్ర పన్నిందని ఆరోపించారు. ఈ మేరకు బుధవారం జనసంపర్క్ కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యానించారు. అయితే తిహాడ్ జైలు అధికారవర్గాలు ఈ ఆరోపణలను ఖండించాయి. ఆయనకు అన్ని వైద్యసౌకర్యాలు కల్పించినట్టు స్పష్టం చేశాయి. 'నాకు మధుమేహం లెవల్స్ పెరగడంతో.. రోజు నాలుగు ఇన్సులిన్ ఇంజెక్షన్లు తీసుకుంటాను. జైల్లో ఉన్న నేను ఇన్సులిన్ తీసుకోకపోతే కిడ్నీలు పాడైపోయి చనిపోయేలా వాళ్లు (భాజాపాను ఉద్దేశిస్తూ) కుట్రలు పన్నారు. మీ అందరి ఆశీస్సులతో నేను బయటకు వచ్చాను. గత 10 ఏళ్లలో లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డంపెట్టుకుని దిల్లీలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు ఆపేందుకు ప్రయత్నించారు. కానీ, నేను వారి ప్రయత్నాలను తిప్పికొట్టాను. దిల్లీలో పనులు ఎందుకు ఆపాలనుకుంటున్నారు?. పంజాబ్‌లో మా పార్టీ విజయం సాధించాక.. దిల్లీలో పనులు ఆపకపోతే దేశవ్యాప్తంగా ఆప్ అధికారంలోకి వస్తుందని భయపడుతున్నారు. నేను జైల్లో ఉండగా దిల్లీ అభివృద్ధి పనులు ఆపేశారు. తిరిగి నేను జైలు నుంచి వచ్చాక మా పార్టీ వాటిని ప్రారంభించింది' అని ఆయన పేర్కొన్నారు. ఇక, తాను దిల్లీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిస్తూ దిల్లీ ఓటర్లకు కేజ్రీవాల్ లేఖ రాశారు.

# తెలంగాణ హైకోర్టులో ఐఏఎస్ అధికారులకు దక్కని ఊరట

హైదరాబాద్: డీవోపీటీ ఉత్తర్వులపై ఐఏఎస్ అధికారులు వాణి ప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి, సృజన, శివశంకర్, హరికిరణ్‌లకు తెలంగాణ హైకోర్టులోనూ ఊరట దక్కలేదు. రిలీవ్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలన్న ఐఏఎస్‌ల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ట్రైబ్యునల్‌లో నవంబరు 4న విచారణ ఉందని, అప్పటి వరకు రిలీవ్ చేయవద్దని ఐఏఎస్‌ల తరఫు న్యాయవాది కోరారు. స్టే ఇస్తూ పోతే ఈ అంశం ఎన్నటికీ తేలదని ఈ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది. వివాదాన్ని తేలుస్తాం.. ముందు కేటాయించిన రాష్ట్రాల్లో చేరాలని ధర్మాసనం అభిప్రాయపడింది. "మీరంతా బాధ్యతాయుతమైన అధికారులు.. ప్రజలకు ఇబ్బంది కలగనీయొద్దు. ఎవరు ఎక్కడ పనిచేయాలనేది కేంద్రం నిర్ణయిస్తుంది. మరోసారి పరిశీలించాలని డీవోపీటీని ఆదేశించమంటారా? " అని ధర్మాసనం అడిగింది. రిలీవ్ చేసేందుకు 15 రోజుల గడువు ఇవ్వాలని రెండు రాష్ట్రాలు డీవోపీటీని కోరాయని ఐఏఎస్‌ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత పదేళ్ల అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదని వాదనలు వినిపించారు. క్యాట్ తుది తీర్పు ఇచ్చే వరకు రిలీవ్ చేయవద్దని కోరారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహాశర్మ వాదనలు వినిపించారు. ఉద్యోగులు ఎక్కడ పనిచేయాలో కోర్టులు నిర్ణయించవద్దని, క్యాట్ స్టే ఇవ్వకపోవడం సరైన నిర్ణయమేనన్నారు. డీవోపీటీ నిర్ణయం ఎలా సరైందో పూర్తి వివరాలతో క్యాట్‌లో కౌంటర్ దాఖలు చేస్తామని తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి ధర్మాసనం.. ఐఏఎస్ అధికారుల పిటిషన్లను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.



రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## మన పాలిట మరో పాకిస్తాన్!

ఇరవై నాలుగు గంటల్లో అంతా మారిపోయింది. భారత, కెనడా దౌత్యసంబంధాలు అధఃపాతాళానికి చేరుకున్నాయి. ఏడాది పైగా రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఘర్షణాత్మక వైఖరి నెలకొని ఉన్నా, తాజా పరిణామాలతో అది పరాకాష్ఠకు చేరింది. అతివాద సిక్కుల నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు సంబంధించి అనుమానితుల జాబితాలో తమ దేశంలోని భారత దూతనూ, ఇతర దౌత్య వేత్తలనూ కెనడా చేర్చేసరికి సోమవారం సాయంత్రం కొత్త రచ్చ మొదలైంది. తీవ్రంగా పరిగణించిన భారత్ ఘాటుగా ప్రతిస్పందిస్తూ, కెనడా యాక్టింగ్ హైకమిషనర్‌తో సహా ఆరుగురు దౌత్యవేత్తలను దేశం నుంచి బహిష్కరిస్తున్నట్టు ప్రకటించింది. కెనడా సైతం ఆరుగురు భారతీయ దౌత్యవేత్తలతో ఇదే రకంగా వ్యవహరించింది. భారత్ 'ప్రాథమికమైన తప్పు' చేస్తోందనీ, ఢిల్లీ చర్యలు అంగీ కారయోగ్యం కాదనీ సాక్షాత్తూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సోమవారం ప్రకటించారు. వెరసి, వ్యవహారం చినికిచినికి గాలివాన నుంచి దౌత్యపరమైన తుపానైంది. రానున్న రోజుల్లో కెనడా ఆంక్షలు విధించే అవకాశం కనిపిస్తోంది. ఇరువైపులా మరిన్ని పర్యవసానాలు తప్పవని తేలిపోయింది. ప్రజాస్వామ్య దేశాలైన భారత, కెనడాల మధ్య ఎప్పటి నుంచో స్నేహసంబంధాలున్నాయి. ప్రజల మధ్య బలమైన బంధం అల్లుకొని ఉంది. కెనడాలో 18 లక్షలమంది భారతీయ సంతతి వారే. మరో 10 లక్షల మంది ప్రవాస భారతీయులున్నారు. అలా కెనడా మొత్తం జనాభాలో 3 శాతం మంది భారతీయ మూలాల వారే! ఇక, దాదాపు 5 లక్షల మంది దాకా భారతీయ విద్యార్థులు ఆ దేశంలో చదువుతున్నారు. దానికి తోడు ఉభయ దేశాల మధ్య పటిష్ఠమైన వ్యాపారబంధం సరేసరి. దాదాపు 600కు పైగా కెనడా కంపెనీలు భారత్‌లో ఉన్నాయి. మరో వెయ్యికి పైగా భారత విపణి లోని వ్యాపార అవకాశాలకు సంబంధించి చురుకుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి మిత్రదేశాల నడుమ ఈ తరహా పరిస్థితినీ, దౌత్యయుద్ధ వాతావరణాన్నీ ఊహించలేం. తాజా పరిణామాల వల్ల రెండు దేశాల ప్రజలకూ, ప్రయోజనాలకూ దెబ్బ తగలడం ఖాయం. కెనడా గడ్డపై గత జూన్‌లో జరిగిన నిజ్జర్ హత్యపై విచారణలో భారత్ సహకరించడం లేదని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణ. సహకరించాలని కెనడా విదేశాంగ మంత్రి వ్యాఖ్యానం. అయితే, ఆ హత్యలో భారత ప్రమేయం గురించి సాక్ష్యాధారాలేమీ లేకుండానే అన్నీ సమర్పించి నట్టు ఒట్టావా అబద్ధాలు ఆడుతూ, అసంబద్ధమైన ఆరోపణలు చేయడం పట్ల ఢిల్లీ తీవ్రంగా స్పందించింది. పైగా, తమ దేశంలోని కెనడా జాతీయులను లక్ష్యంగా చేసుకొని భారత్ కోవర్ట్ ఆపరేషన్లు చేస్తోందంటూ ట్రూడో ఎప్పటిలానే నోటికి వచ్చిన ఆరోపణలు చేయడం ఏ రకంగా చూసినా సహించరానిది. భారత ప్రమేయం గురించి గత ఏడాది సెప్టెంబర్‌లో హౌస్ ఆఫ్ కామన్స్‌లో తొలి సారిగా ప్రకటన చేసినప్పటి నుంచి ట్రూడోది ఇదే వరస. ఒకవేళ ఆయన ఆరోపణల్లో ఏ కొంచెమైనా నిజం ఉందని అనుకున్నా... మిత్రదేశంతో గుట్టుగా సంప్రతించి, వ్యవహారం చక్కబెట్టుకోవా ల్సినది పోయి ఇలా వీధికెక్కి ప్రకటనలతో గోల చేస్తారా? ఇక్కడే ట్రూడో స్వార్థప్రయోజనాలు స్పష్టమవుతున్నాయి. భారత్ అన్వేషిస్తున్న తీవ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడమే కాక, అవాంఛిత ఆరోపణలకు దిగుతూ, ఓటు బ్యాంకు రాజకీయాలకు ఆయన పాల్పడుతున్నారని అర్థమవుతోంది. భారత్ వెలుపల సిక్కులు అత్యధికం ఉన్నది కెనడాలోనే! అందులోనూ వేర్పాటువాద ఖలిస్తా నీలూ ఎక్కువే. ఈ అంశంపై ఇందిరా గాంధీ కాలం నుంచి ఇండియా మొత్తుకుంటున్నా ఫలితం లేదు. 1985లో కనిష్క విమానం పేల్చివేతప్పుడు ప్రధానిగా ఉన్న ట్రూడో తండ్రి నుంచి ఇవాల్టి దాకా అదే పరిస్థితి. సిక్కులను ఓటుబ్యాంకుగా చూస్తూ... వాక్ స్వాతంత్ర్యపు హక్కు పేరిట ట్రూడో ప్రభుత్వం ఖలిస్తానీలను పెంచిపోషిస్తూ వచ్చింది. ఆ అండ చూసుకొని తీవ్రవాద బృందాలు రెచ్చి పోయి, కొంతకాలంగా అక్కడి భారతీయ దేవాలయాలపై దాడులు చేస్తూ వచ్చాయి. మాజీ ప్రధాని ఇందిర హత్యను సమర్థిస్తూ ఊరేగింపు జరిపాయి. చివరకు భారత వ్యతిరేక వ్యాఖ్యలు, చర్యలకు దిగడమే కాక భారతీయులనూ, భారతీయ సంతతి వారినీ ప్రాణాలు తీస్తామని బెదిరించే దశకు వచ్చాయి. కనీసం 9 ఖలిస్తానీ తీవ్రవాద బృందాలు కెనడాలో ఉన్నాయి. పాకిస్తానీ గూఢచర్యసంస్థ తరఫున పనిచేస్తున్నవారూ అక్కడే ఆశ్రయం పొందుతున్నారు. నేరాలకు దిగుతున్న ఇలాంటి వారిని మన దేశానికి అప్పగించాలని పదే పదే కోరుతున్నా, ఆ ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ట్రూడో సారథ్యంలోని కెనడా, పొరుగున ఉన్న మన దాయాది దేశం తరహాలో ప్రవర్తిస్తూ వస్తోంది. కశ్మీర్‌ను రాజకీయంగా వాడుకుంటూ, అక్కడ నిప్పు రాజేసి తమ వాళ్ళ మెప్పు పొందా లని పాకిస్తాన్ చూస్తే... భారత వ్యతిరేక ఖలిస్తానీలపై ప్రేమ ఒలకబోస్తూ వచ్చే 2025లో జరిగే జన రల్ ఎలక్షన్స్‌లో లబ్ధి పొందాలని ట్రూడో ఎత్తుగడ. ప్రస్తుతం ఆయన సారథ్యంలోని సంకీర్ణ సర్కార్ సైతం ఖలిస్తానీ జగ్మీత్ సింగ్ నేతృత్వంలోని న్యూ డెమోక్రాటిక్ పార్టీ చలవతోనే నడుస్తోంది. వెరసి, భారత్ పాలిట కెనడా అచ్చంగా మరో పాకిస్తాన్‌గా అవతరించింది. 2019 పుల్వామా దాడుల తర్వాత పాక్‌తో దౌత్య బంధాన్ని తగ్గించుకున్నట్టే... దౌత్యవేత్తల బహిష్కరణ పర్వంతో భారత్ ఇప్పుడు అధికారికంగా కెనడాను సైతం పాక్ సరసన చేర్చినట్లయింది. అసలిలాంటి పరిస్థితి వస్తుందని తెలిసీ, జాగ్రత్త పడకపోవడం మన దౌత్య వైఫల్యమే! అదే సమయంలో తాము పాలు పోసి పెరట్లో పెంచుతున్న పాములైన ఖలిస్తానీలు ఏదో ఒకరోజు తమనే కాటేస్తారని కెనడా గ్రహించాలి. దేశాన్ని అగ్రరాజ్యంగా మార్చాలన్న కల సంగతేమో కానీ, అక్షరాలా తీవ్రవాదం, అప్పులు, గృహ వసతి సంక్షోభంతో కెనడాను మరో పాక్‌గా మార్చడంలో ట్రూడో సక్సెసయ్యారు. అదే విషాదం.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది...

- శాంతిభద్రతల విషయంలో కూటమి సర్కార్ వైఫల్యం...
- ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తోంది...
- వైయస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి




రాయల్ జర్నలిజం అక్టోబర్ 16: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్ తీరును ఆయనహా ఎండగట్టారు. బుధవారం శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా నాలుగు నెలలు గడుస్తోంది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక సంఘటనలు జరుగుతున్నాయి. చంద్రబాబు ప్రభుత్వంలో మహిళలు, చిన్నారులకు రక్షణ లేదు. శాంతిభద్రతలు అనేవి ఏపీలో లేవు. నందికొట్కూరు లాంటి ఘటనలు రోజూ ఎక్కడోచోట జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు ప్రజలకు ఏది మంచి, ఏది చెడు అన్నది ఆలోచన చేసి పరిపాలన సాగించాలన్నారు. వాటన్నిటినీ వదిలేసి వైఎస్ జగన్ని ఎలా దూషించాలో టీడీపీ నేతలుఆలోచిస్తున్నారు.

**మద్యాన్ని వ్యసనంగా మార్చొద్దు బాబూ...**

హాహాహా 2014-19లో అనేక డిస్టిలరీకు చంద్రబాబు అనుమతులు ఇచ్చారు. దీని వలన జనం రోగాలపాలు అయ్యారు. అందుకే జగన్ వచ్చాక 48 వేల బెల్టుషాపులు రద్దు చేశారు. జగన్ పాలనలో ఒక్క డిస్టలరీకి కూడా అనుమతి ఇవ్వలేదు. దీనిపై ఎక్కడైనా చర్చకు మేము సిద్ధమే" అంటూ శ్రీకాంత్ రెడ్డి సవాల్ విసిరారు. గతంలో ఎన్టీఆర్ మద్యాన్ని నిషిధిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అలాంటి ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మద్యాన్ని ఏరులై పారించారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాణ్యమైన మద్యం ఇస్తామని హామీ ఇచ్చి, తీరా ఇప్పుడు నాసిరకం మద్యాన్ని ప్రజలకు అంటగట్టి దోచుకోవాలని చూస్తున్నారు. కేరళ మాల్ట్ బ్రాండ్ 90 రూపాయలకు ఇస్తుంటే ఇక్కడ 99 రూపాయలకు పెంచారు. ఇదేనా నాణ్యమైన మద్యం అందిచటం అంటే?. ఈవీఎంలను ఎలా టాంపరింగ్ చేయాలో కూడా లైవ్లో చాలామంది చూపిస్తున్నారు. ఇలాంటి వాటిపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. జనాభిప్రాయంతో సంబంధం లేకుండా టీడీపీ గెలిచింది. అందుకే ప్రజల ప్రాణాలంటేనే లెక్కలేకుండా వ్యవహరిస్తున్నారు. టార్గెట్ పెట్టుకుని దోపిడీ చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యాన్ని దశల వారీగా నిషేదించాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటే.. ఇవాళ చంద్రబాబు మద్యం షాపులకు టెండర్లు నిర్వహించి తన వారికి కట్టబెట్టారు. అంతటితో ఆగకుండా గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్‌షాపుల సంస్కృతిని తీసుకువస్తున్నారు. ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. మహిళలకు పూర్తిగా రక్షణ లేకుండా పోతుంది, అన్ని రకాలుగా నష్టపోతారు. ఆర్థిక మూలాలు నాశమవుతాయి. కుటుంబాలు నాశనమై రోడ్డున పడే అవకాశం ఉంది. ప్రభుత్వం ఆదాయమే ధ్యేయంగా కాకుండా ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సుపై దృష్టి పెట్టాలి. చంద్రబాబుకు రాజకీయాలే ముఖ్యమన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ నేతలు కమీషన్లు ఇవ్వాల్సిందే అన్నట్లుగా బెదిరింపులకు దిగుతున్నారు. ఇలాంటి దారుణమైన సంఘటనలు దేశంలో ఎక్కడా జరిగి ఉండవు. చంద్రబాబు ఈ విషయంపై జోక్యం చేసుకొని ఆ పార్టీ వారిని కంట్రోల్ లో పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటికే అమ్మఒడి, విద్యా దీవెన, రైతు భరోసా లాంటి పథకాలేవీ అమలు చేయడం లేదు. వైఎస్ జగన్ తొలి రోజునుండే మేనిఫెస్టోని అమలు చేశారు. ప్రజా శ్రేయస్సు గురించి ఆలోచనే ఉండదా చంద్రబాబూ?. ఎంతసేపూ దోపిడీ ఆలోచనలేనా?. మద్యాన్ని వ్యసనంగా మార్చ వద్దు. జేసీ ప్రభాకరరెడ్డిలాంటి వ్యక్తులు డైరెక్టుగా కమిషన్లు అడుగుతున్నారు. మద్యంలోనే 15 శాతం కమిషన్ అడుగుతున్నారంటే మిగతా వాటిల్లో పరిస్థితి ఏంటి?. జేసీ లాంటి చాలామంది నాయకులు ఇలా బెదిరించిన వీడియోలు, ఆడియోలు వచ్చాయి. అయినా చంద్రబాబు వారిని ఎందుకు కట్టడి చేయటం లేదు?" అంటూ గడికోట శ్రీకాంత్ రెడ్డి నిలదీశారు.

**ఈడీ క్లీన్ చిట్ ఇవ్వలేదు...**

చంద్రబాబు అవినీతిపై ఈడీ ఆస్తులు అటాచ్ చేస్తే.. తనకు క్లీన్‌చిట్ ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఈడీ క్లీన్ చిట్ ఇవ్వలేదని, ఆయన దోషి అని పక్కా ఆధారాలు ఉన్నాయని, ఈ కేసులో చంద్రబాబుకు శిక్ష తప్పదని గడికోట శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు.

# ప్రారంభమైన నూతన మద్యం షాపులు



రాయల్ జర్నలిజం, భట్టిప్రోలు, అక్టోబర్ 16 : భట్టిప్రోలు మండల పరిధిలో ఐదు మద్యం షాపులకు ప్రభుత్వం నుండి అనుమతులు లభించాయి. బుధవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు బస్టాండ్ సెంటర్లో 43వ మద్యం దుకాణాన్ని నూతనంగా ప్రారంభించారు. 40,41,42,44 దుకాణాలను కూడా వెల్లటూరు, పెదపులివర్రు తదితర గ్రామాలలో మధ్యాహ్నం ప్రారంభించారు. శాస్త్రక్తంగా వేద పండితులతో పూజలు జరిపించి షాపులను ప్రారంభించి అమ్మకాలను నిర్వహించారు. నూతన మద్యం కొరకు, మందు ప్రియులు షాపుల వద్ద బారులు తీరారు. భట్టిప్రోలు మద్యం షాపు వద్ద వంగర చలమయ్య సిద్ధాంతి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనగాని ఏడుకొండలు, బట్టు మల్లికార్జునరావు, మాచర్ల నాగరాజు, యడ్ల జయ సీలరావు, డొక్కు శ్రీనివాసరావులు, కుక్కల వెంకటేశ్వరరావు, నక్కా శ్రీనివాసరావు, వంగర వీరయ్య, ఒక్కడాల ఆనంద్, ఇబ్రహీం బేగ్, బట్టు రాము తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాలలో సీసీ రోడ్డు శంకుస్థాపన



రాయల్ జర్నలిజం, బాపట్ల, అక్టోబర్ 16 : పల్లె పండుగ సందర్భంగా బుధవారం బాపట్ల మండల పరిధిలో ని అప్పికట్ల, మర్రిపూడి, కర్లపాలెం మండలం దమ్మన్న వారిపాలెం, పిట్టలవానిపాలెం మండలం మంతెనవారి పాలెం గ్రామ పంచాయతీలలో సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో అందరూ పాల్గొని పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా జయప్రదం చేయాలని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, డి ఎల్ డి వో సువార్తమ్మ, ఎంపిడిఓ బాబురావు, పి ఆర్ ఎ ఈ మోహన్ రావు, మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, ఇనగంటి గాంధీ, రమేష్ రెడ్డి, అంజి రెడ్డి రోశి రెడ్డి, సుబ్బరాజు, శంకర్ రాజు, కోటేశ్వరరావు, ఈ.ఓ.పి.ఆర్.డి. ఐనంపూడి శ్రీనివాసరావు, ఎం.పి.డి.ఓ అద్దూరి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ రమేష్, సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు శంకర్, శ్రీను, జనసేన నాయకులు బాలాజీ, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వర్షపు నీరు తరలింపు



రాయల్ జర్నలిజం, బాపట్ల, అక్టోబర్ 16 : బాపట్ల పురపాలక సంఘం పరిధిలో ని లోతట్టు ప్రాంతాల లో బుధవారం మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి పురపాలక సంఘం సిబ్బందితో కలిసి పర్యటించారు. తుఫాన్ నేపథ్యంలో వెన్నెలకంటి నగర్, శారదా పూరి కాలనీ, రాజీవ్ గాంధీ కాలనీ నందు నిలిచిన వర్షపు నీటి తరలింపు ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. నీరు తరలింపు వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున యాంటీ లార్వల్ పిచికారీ చేయాలన్నారు. ఎనిమిదో వార్డు మల్లికార్జున బృందావనంకాలనీ లోని శ్మశాన వాటికను సందర్శించి విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. కర్మకాండలకు వచ్చే ప్రజలకు ప్రజలకు స్థానాలకు నీటి వసతి లేనందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ విభాగం వారికి సూచించారు. అనంతరం పలు వార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్య గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గృహ యజమానుల వద్ద నుంచి తడి, పొడి హానికర వ్యర్థాలను విధిగా ప్రతి రోజు తప్పక వేరు చేసి మాత్రమే సేకరించాలని, బ్లాక్ స్పాట్స్ ని నిత్యం పరిశీలించి క్లియర్ చేయాలని ఆదేశించారు. వార్డులలో ఎక్కడ కూడా పారిశుధ్యం విషయంలో అలసత్వం వహించకూడదని, సిబ్బందికి సూచించారు. డ్రైనేజీ లలో నీరు నిలువ లేకుండా పూడికతీత పనులు నిత్యం చేయాలనీ, వర్షాల నేపథ్యంలో గృహాల వద్ద వుండే గుంతలు, కొబ్బరిబొండాలు, తొట్టెలలో నిలిచి ఉన్న నీటిని వెంటనే తొలగించాలని ఆయన సిబ్బంది కి తెలిపారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైను, సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

రాయల్ జర్నలిజం, అత్తిలి, అక్టోబర్ 16: పల్లెలను ప్రగతిబాటలో నడిపేందుకు ప్రభుత్వం గ్రామాలలో పెద్ద ఎత్తున పనులను చేపట్టడం జరిగిందని, ఎక్కువ పనిదినాలు కలిపిం చడం ద్వారా మరిన్ని నిధులు అభివృద్ధి పనులకు రాబట్టేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం అత్తిలి మండలం ఉరదాలపాలెం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులు రూ.1 కోటి 10 లక్షలు వ్యయంతో నిర్మించనున్న డ్రైను, సిమెంట్ రోడ్లకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని సచివాల యం వద్ద ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామాలలో కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా అవసరమైన చోట నైపుణ్యం లేని పనులను ప్రభుత్వం కల్పిస్తుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకుని తద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు అయ్యి 20 సంవత్సరములు అయ్యిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని కుటుంబంలో మహిళ పాత్ర ఎంతో కీలకమని, ఆర్థిక పరిస్థితులను బట్టి పిల్లలను కుటుంబాన్ని వదిలి విదేశాలు పని చేయడానికి వెళుతుంటారని అటువంటి కుటుం బాల్లో తల్లి ఆలనా పాలన లేక పిల్లలు చాలా ఇబ్బందులు గురి అవుతుంటారని అన్నారు. నైపుణ్యం లేని పనిని ప్రజలకు కల్పించి ప్రభుత్వ ఉపాధి కల్పించడం జరుగుతు ందని అన్నారు. ఉపాధి హామీ పనులు ద్వారా వచ్చే మెటీరియల్ కంపోనెంట్ గతంలో 30 శాతం ఉండేదని ఇప్పుడు 40 శాతానికి పెరిగిందన్నారు. సుమారు 10 లక్షల రూపాయలు పని చేస్తే నాలుగు లక్షలు రూపాయలు మెటీరియల్ కాంపోనెంట్ కింద మంజూరు అవుతుందని తద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఉపాధి హామీ పనుల్లో గ్రామస్తులకు ఉపయోగపడే పనులు మరియు కాలువలు, డ్రైనులు, రైతులకు అనుసంధానమైన పనులు గుర్తించి కేటాయించాలన్నారు. చేసిన పనులు తాత్కాలికంగా కాకుండా క్వాలిటీ గా ఉండాలని సూచించారు. మానవ మనుగడకు చెత్త పెద్ద సమస్యగా మారిందని అన్నారు. చెత్తను, బాటిల్స్ డ్రైన్లలో, కాలువలలో వేయడం వంటివి చేయడం వలన కాలువలు ప్రవహించే నీరు కలుషితమై ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. చేపట్టిన పనులలో న్యాయతగా ఉండేలా గ్రామ సర్పంచ్, సంబంధించిన అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్థానిక శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులకు నాంది పలకటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పల్లె పండగ వారోత్సవాలను నిర్వహిస్తుందని చెప్పారు. దీనికి సంబంధించి ఆగస్టు నెలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామాల్లోనూ పల్లె వారోత్సవాలను జరుపుకోవడం జరిగిందని ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి పనులకు ఆమోదం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ పనులన్నిటికీ వచ్చే సంక్రాంతి నాటికల్లా నిర్మాణాలు పూర్తి చేసు కోవాలనే సంకల్పంతో ఈ పల్లె పండగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అభివృద్ధిని నిర్లక్ష్యం చేయకుండా ప్రజల ముందు అభివృద్ధిని ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అభివృద్ధితోపాటు అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, పంచాయతీరాజ్ డిఈ బి.విజయ్ కుమార్, తహసిల్దార్ డి వి సుబ్రహ్మణ్యేశ్వర వంశీ,, ఎంపీడీవో పి .సామ్యూల్, గ్రామ సర్పంచ్ తాతాజీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు



రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి)అక్టోబర్ 16:లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా కొండూరు సతీష్ రాజు తన విధులను ముగించుకొని తన స్వగ్రామం శిబ్యాల వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తన ద్విచక్ర వాహనం నుంచి కింద పడి ఆస్పత్రి యందు చికిత్స పొందుతూ మృతి చెందారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు %డ% డి.ఎస్.పి ఆదేశాలతో సీఐ వరప్రసాద్ మరియు సిబ్బంది తన స్వగ్రామం వైకుంఠ రాచపల్లి లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అలాగే పోలీసు శాఖ నుంచి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వయనాడ్, నాందేడ్ లోక్ సభ స్థానాలకు ఉప ఎన్నికలు



న్యూ ఢిల్లీ – కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ యూపీలోని రాయబరేలి నియోజకవర్గాన్ని తన వద్దే ఉంచుకుని, కేరళలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గాన్ని వదులుకోవడంతో వయనాడ్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది.నవంబర్ 13న ఇక్కడ పోలింగ్ జరగనుంది. ఇక ఈ స్థానం నుంచి రాహుల్ గాంధీ సోదరి ప్రియాంకా గాంధీ పోటీ చేయనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రకటించింది

**రెండు లోక్ సభ, 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు**

మహారాష్ట్ర, జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను మంగళవారంనాడు ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం ) ఇదే సమయంలో 48 అసెంబ్లీ నియోజకవర్గాలు, 2 పార్లమెంటరీ స్థానాలకు ఉపఎన్నికల షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. ఈ ఉప ఎన్నికలు రెండు విడతల్లో జరుపుతున్నట్టు ప్రకటించింది.తొలివిడతలో భాగంగా నవంబర్ 13న 47 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని వయనాడ్ పార్లమెంటరీ స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుంది. రెండో విడతలో భాగంగా నవంబర్ 20న ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నిక, మహారాష్ట్రలోని నాందేడ్ పార్లమెంటరీ నియోజకవర్గం ఉపఎన్నిక ఉంటుంది. నవంబర్ 23న ఫలితాలుకాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ వయనాడ్ కి రాజీ నామా చేయడం తో అక్కడ, కాంగ్రెస్ ఎంపీ వంసతరావ్ బల్వంతరావ్ చవాన్ గత ఆగస్టులో కన్నుమూయడంతో మహారాష్ట్రలోని నాందేడ్ లోక్‌సభ నియోజకవర్గానికి ఉపఎన్నిక జరుగుతోంది.కాగా, ఉపఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ నుంచి 9 స్థానాలు, రాజస్థాన్ నుంచి 7, పశ్చిమబెంగాల్ నుంచి 6, అసోం 5, బీహార్, పంజాబ్‌లలో చెరో నాలుగు, కర్ణాటకలో 3, కేరళ, సిక్కిం, మధ్యప్రదేశ్‌లలో రెండేసి స్థానాలు, మేఘాలయ, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లలో ఒక్కో సీటు ఉన్నాయి. నవంబర్ 13న ఈ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరుగుతాయి. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక నవంబర్ 23న జరుగుతుంది.

# అర్హులైన రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పాం



హైదరాబాద్ : భద్రాద్రి జిల్లాలోని మణుగూరులో జరిగిన సమీక్ష సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ. అధికారులు దొరల పాలనలో ఉన్నామనేది మర్చిపోండి. ప్రజా పాలనలో ఉన్నాం. దొరల పాలనలో ఉన్నామనుకుంటే ఈ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. రాష్ట్రంలో 1251 నియోజకవర్గాల్లో కార్పోరేటర్ల తలతన్నెల ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపనలు చేశామని, అర్హులైన రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పామన్నారు. గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలలో 13,500 కోట్లు రెండు విడుదలగా చేస్తే ఈ ప్రభుత్వం 26 రోజుల్లో 18 వేల కోట్లు రుణమాఫీ చేసిందని, ఇంకా 13 వేల కోట్లు రుణమాఫీ చేయాలని అనేక వేదికల మీద చెప్పామని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వం మాట ఇస్తే మాట తప్పదు. అన్నమాట ప్రకారం రాబోయే రోజుల్లో 13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత అధికారులకు ఉందని, వరద బాధితులకు 16,500 ఇంటికి, ఎకరానికి 10,500 ఈ ప్రభుత్వం ఇచ్చిందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.అంతేకాకుండా.'భద్రాద్రి వొచ్చిన వరదల్లో జిల్లా యంత్రాంగం ప్రజలతో మమేకమై పనిచేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు. వర్షాకాలం పూర్తి అయ్యేలోపు రాష్ట్రంలో ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో 4,000 తగ్గకుండా మొదటి విడతలో ఇంద్రమ్మ ఇల్లు కట్టిస్తాం. గత ప్రభుత్వ ఆలోచనలో ఉంటే అధికారులు పద్ధతులు మార్చుకోవాలి. ఈ ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేయాలి. గత ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు పేరుతో పేదోడి సొమ్ము కొల్లగొట్టి దాచుకున్నారు ప్రాజెక్టు అసంతృప్తిగా వదిలేశారు. పినపాక నియోజక వర్గంలో పులుసు వంతు ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యాన్ని గురైన లిఫ్టులను పునరుద్ధించి 15 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గిరిజన ప్రాంతంలో వైద్యానికి ఈ ప్రభుత్వం పెద్దపీడ వేస్తుంది.' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# ఏపీకి కేంద్రం మరో గుడ్‌న్యూస్.. ఫోర్ వేగా శంకర్ విలాస్ వంతెన!



అమరావతి : ఏపీకి కేంద్ర ప్రభుత్వం మరోసారి శుభవార్త చెప్పింది.గుంటూరు ప్రజలు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలకు ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సొల్యూషన్ తీసుకొచ్చారు.ట్రాఫిక్ కష్టాలను తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించే శంకర్ విలాస్ వంతెన (ఆర్‌ఓబీ)ని నాలుగు లేన్లుగా విస్తరించడానికి కేంద్రం మద్దతు ప్రకటించింది.ఈ క్రమంలోనే సీఆర్‌ఐఎఫ్ పథకం కింద రూ. 98 కోట్లను మంజూరు చేస్తున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సోషల్ మీడియా 'ఎక్స్' ఖాతా వేదికగా ప్రకటించారు.దీంతో శంకర్ విలాస్ మార్గంలో ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్న నగర ప్రజలకు మొత్తానికి రిలీఫ్ లభించినట్లు అయ్యింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు పెమ్మసాని నేతృత్వంలో గుంటూరు ఎంపీ నియోజకవర్గానికి ప్రాజెక్టులు, పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. రీసెంట్‌గా అమరావతికి రూ.250 కోట్ల విలువైన టెక్నాలజీ సెంటర్ రాగా, ప్రత్తిపాడు సెగ్మెంటులో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే.

# కాటన్ పరిశ్రమకు మహర్దశ..



హైదరాబాద్ : కాటన్ వస్త్ర ఉత్పత్తికి సిరిసిల్ల పెట్టింది పేరు. అలాంటి కాటన్ పరిశ్రమ పాలిస్టర్ బతుకమ్మ చీరెల పథకంతో కుదేలైన విషయం తెలిసిందే. దీంతో దాని అనుబంధ పరిశ్రమలు కూడా క్రమంగా అంతరించిపోయాయి. ప్రస్తుతం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ నేతన్నలకు సంవత్సరం పొడుగునా చేతినిండా పని కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అయితే ప్రభుత్వం మహిళలకు కాటన్, పాలిస్టర్‌తో మిళితమైన చీరెలు ఇచ్చి, కాటన్ పరిశ్రమలను కాపాడాలని కాటన్ పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ పోరాటం చేస్తోంది. అధికారులు ప్రభుత్వానికి తప్పుడు నివేదిక అందించారని వారు ఆరోపిస్తున్నారు. కాటన్ వస్త్ర ఉత్పత్తితోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమల మనుగడ కొనసాగుతుందని వాదిస్తున్నారు. లేదంటే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు తీరని ముప్పు వాటిల్లే పరిస్థితులు నెలకొంటాయని వారు వాపోతున్నారు.

**బతుకమ్మ చీరలతో ఆగం...**

నేత కళాకారుల ఖిల్లాగా పిలువబడే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ గత ఏడేళ్ల వరకు సజావుగానే సాగింది. గత ప్రభుత్వం పాలిస్టర్ బతకమ్మ చీరల ఆర్డర్లను తీసుకొచ్చి నేతన్నలను ఆగం చేసిన విషయం జగమెరిగిన సత్యం. నేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడానికి తీసుకొచ్చిన బతుకమ్మ చీరెల పథకంతో నేత కార్మికుల బతుకులు మారడం దేవుడెరుగు. కనీసం కార్మికులకు ఏడాదిలో నాలుగు నెలలు ఉపాధి కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైంది. అంతేకాకుండా అధికారులు అత్యుత్సాహంతో బలవంతంగా సాంఘాలకు ఉన్న కాటన్ బీములు తొలగించి పాలిస్టర్ భీములను అమర్చారు. దీంతో కాటన్ పరిశ్రమతో పాటు దాని అనుబంధ పరిశ్రమలు దెబ్బతిన్నాయి. సుమారు 150 వరకు ఉన్న అద్దకం, డైయింగ్ పరిశ్రమలు 30 కి చేరాయి. 35 వరకు ఉన్న సైజింగ్ పరిశ్రమలు కేవలం 10 మాత్రమే మిగిలాయి. వారితో పాటు ఇతర అనుబంధ పరిశ్రమలు పూర్తిగా మూతపడ్డాయి. దానివల్ల ప్రత్యక్షంగా 2వేల మంది కార్మికులు, పరోక్షంగా మరో 1000 మంది కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది.

**పాలిస్టర్ చీరలలో నాణ్యత కరువు...**

గత ప్రభుత్వం బతుకమ్మ చీరెల పేరుతో కేవలం పాలిస్టర్ చీరలకు మాత్రమే ఆర్డర్లు ఇచ్చింది. అయితే అవి నాణ్యత లేకపోవడంతో చాలామంది మహిళలు స్టీలు పాత్రలకు ఆ చీరలను అమ్ముకున్నారు. అంతేకాకుండా కొంతమంది రైతులు తమ పంట పొలాలకు బెదురు తీగలుగా చీరలను కట్టారు. ఇంకా కొంతమంది గృహిణులు తమ ఇండ్లలో గోడలకు తెరలుగా కట్టుకున్నారు. అందువల్ల ఇకముందు ప్రభుత్వం మహిళలకు అందించబోయే చీరెలను కాటన్, పాలిస్టర్ మిక్స్‌తో తయారు చేయించి ఇస్తే అవి నాణ్యతతో ఉండి లబ్దిదారులకు ఉపయోగపడతాయి. అందరికీ ఉపయోగపడే విధంగా కాటన్ చీరలను ఉత్పత్తి చేయించాలని కాటన్ వస్త్ర పరిశ్రమ జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతోంది.

**పరిశ్రమ మహర్దశకు ప్రభుత్వ ప్రణాళికలు..**

సంక్షోభంలో ఉన్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను గట్టెక్కించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుమారు 60 లక్షల మీటర్ల కాటన్, పాలిస్టర్ రెండింటితో కలిసిన నాణ్యమైన స్కూల్ యూనిఫామ్ బట్ట తయారీ ఆర్డర్లను సిరిసిల్ల నేతన్నలకు ఇచ్చింది. దీంతోపాటు పోలీస్ శాఖకు సంబంధించిన బట్ట ఆర్డర్లను సైతం సిరిసిల్ల నేతన్నలకు ఇవ్వనుంది. అంతేకాకుండా, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రూ.270 కోట్ల బకాయిలో సుమారు రూ.200 కోట్లు దఫాల వారీగా చెల్లించింది. ఇంకా సిరిసిల్ల నేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా, వారికి చేతినిండా పని కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా పొదుపు సంఘాల్లోని 63 లక్షల మంది మహిళలకు ఏటా నాణ్యమైన రెండు చీరలు అందించే పథకానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అందులో భాగంగానే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో రూ.50 కోట్ల నిధులతో వేములవాడలో యారన్ (నూలు) డిపో ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**కాటన్ వస్త్ర పరిశ్రమను కాపాడాలి..**

కాటన్ వస్త్ర ఉత్పత్తితోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమల మనుగడ కొనసాగుతుంది. మరోవైపు అధికారులు పాలిస్టర్ యజమానులతో కుమ్మక్కై ప్రభుత్వానికి తప్పుడు నివేదిక అందించినట్లు సమాచారం. ప్రభుత్వం పాలిస్టర్ చీరెల ఆర్డర్లు ఇస్తే మళ్లీ అదే కొంతమంది యజమానులే లబ్ధి పొందుతారు. దానివల్ల అసలైన ఆసాములు, కార్మికులు లబ్ధి పొందే అవకాశం ఉండదు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేసి కాటన్, పాలిస్టర్ రెండింటితో కూడిన చీరల తయారీకి సిరిసిల్ల నేతన్నలకు ఆర్డర్లు ఇచ్చి కాటన్ పరిశ్రమను కాపాడాలి. దీంతో కాటన్ పరిశ్రమతోపాటు దాని అనుబంధ పరిశ్రమలపై ఆధారపడిన కార్మికులకు లబ్ధి చేకూరుతుంది.

# "తీవ్రంగా పరిగణించాలి".. కెనడాకు వంతపాడిన అమెరికా..



న్యూఢిల్లీ : భారత్, కెనడాల మధ్య దౌత్యవివాదం తారాస్థాయికి చేరింది. ఖలిస్తానీ హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత దౌత్యవేత్తల ప్రమేయం ఉందని కెనడా ఆరోపించడంతో భారత్ తీవ్రంగా ఫైర్ అయింది.కెనడాలోని తన ఆరుగురు రాయబారులను వెనక్కి పిలిచింది. ఇదే విధంగా ఇండియాలోని ఆరుగురు కెనడా రాయబారుల్ని శనివారం సాయంత్రంలోగా దేశం వదిలివెళ్లిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ పరిణామాలు ఎలాంటి మలుపు తీసుకుంటాయో అని పలు దేశాలు ఆందోళన చెందుతున్నాయి.ఇదిలా ఉంటే, కెనడా చేస్తున్న అసంబద్ధ ఆరోపణలకు అమెరికా వంత పాడుతోంది. నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్లకు సంబంధం ఉందని కెనడా దర్యాప్తుకు సహకరించాలని అమెరికా భారత్‌ని కోరింది. మంగళవారం వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగ అధికార ప్రతినిధి మాథ్యూమిల్లర్ మాట్లాడుతూ.. కెనడా ఆరోపణల్ని "తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉంది" అని అమెరికా స్పష్టం చేసింది."కెనడా విషయానికి వస్తే ఆరోపణలు తీవ్రమైనవని మేము స్పష్టం చేశాము. కెనడాకు భారత ప్రభుత్వం సహకరించేలా చూడాలని మేము కోరుతున్నాము." అని మిల్లర్ అన్నారు. నిజ్జర్ కేసులో భారత్ ప్రమేయం ఉన్నట్లు సాక్ష్యాలు పంచుకున్నట్లు కెనడా చేసిన వాదనల్ని భారత్ గట్టిగా తిరస్కరించింది. కెనడాలో ప్రధాని జస్టిన్ ట్రూడో తన రాజకీయ లబ్ధి కోసమే, సిక్కు ఓట్ల కోసమే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని భారత్ మండిపడింది.న్యూజిలాండ్ కూడా భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలపై స్పందించింది. న్యూజిలాండ్ విదేశాంగ మంత్రి విన్‌స్టన్ పీటర్స్ మాట్లాడుతూ.. కెనడా అధికారులు చేసిన బహిరంగ ఆరోపణలు, రుజువైతే చాలా ఆందోళన కలిగించే విషయమని అన్నారు. అమెరికా తర్వాత భారత్‌పై వ్యాఖ్యానించిన 5-ఐస్ దేశాల్లో న్యూజిలాండ్ రెండోది. ఫైవ్ ఐస్ దేశాల్లో ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, యూకే, యూఎస్ఏ ఉన్నాయి.

# ఏపీ లిక్కర్ షాపుల సమయం వేళలు.. మద్యం ధరలు ఇవీ.. మార్గదర్శకాలు జారీ



అమరావతి : ఏపీవ్యాప్తంగా ఈరోజు కొత్త మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీ ప్రక్రియ పూర్తయిన సంగతి తెలిసిందే.దీంతో లాటరీలో షాపులు దక్కించుకున్న వారు.. దుకాణాలు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు.కొన్ని ప్రాంతాల్లో అప్పుడే మద్యం దుకాణాలు అందుబాటులోకి వచ్చాయి. కొత్త షాపులకు సంబంధించి నిర్వహణకు ప్రభుత్వం మార్గదర్శకాలు ఖరారు చేసింది. అన్ని ప్రీమియం బ్రాండ్లు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో.. ధరల విషయంలో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. క్వార్టర్ మద్యం కనిష్ట ధరను 99 రూపాయలుగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ధరలతో పాటు దుకాణాల సమయాలను సైతం ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. నూతన మద్యం పాలసీ అమల్లోకి రావడంతో.. వైసిపి ప్రవేశపెట్టిన ప్రభుత్వ మద్యం దుకాణాలు మూతపడ్డాయి. కొత్త మద్యం పాలసీలో భాగంగా ప్రైవేటు మద్యం దుకాణాలు అందుబాటులోకి వచ్చాయి. రెండేళ్ల కాల పరిమితితో ఈ షాపులు ఏర్పాటయ్యాయి. ఇప్పటికే సన్నాహాలు పూర్తి చేసిన మద్యం వ్యాపారులు షాపులను ప్రారంభించారు. మిగతావారు ఒకటి రెండు రోజుల్లో ప్రారంభించేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం దుకాణాలు నిర్వహించుకోవచ్చు అని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ధరల విషయంలో ప్రభుత్వం ట్విస్ట్ ఇచ్చింది. తాజాగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం అమ్మకాలపై రెండు శాతం సెస్ విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఇలా వచ్చిన మొత్తంతో డ్రగ్స్ నిరోధానికి ఉపయోగించాలని డిసైడ్ అయ్యింది.

**ప్రివిలేజ్ ఫీజు వసూలు**

బాటిల్ ఎమ్మార్పీ ధర రూ. 150.50 గా ఉంటే.. దానిని 160 రూపాయలకు వసూలు చేయాలని నిర్ణయించింది. దీనినే ప్రివిలేజ్ ఫీజు అంటారు.క్వార్టర్ బాటిల్ ధర రూ. 90.50గా ఉంటే దాని ధర 100 రూపాయలు కానుంది. ఇప్పటికే క్వార్టర్ కనిష్ఠ ధర 99 రూపాయలుగా నిర్ణయించడంతో.. వంద రూపాయల ధర ఉన్న బాటిల్ ను రూపాయి తగ్గించి అందించనున్నారు. అయితే ఐదేళ్ల తరువాత అన్ని రకాల ప్రీమియం బ్రాండ్లు అందుబాటులోకి రానుండడంతో మందుబాబులు ఖుషి అవుతున్నారు.

**రోజుకు 12 గంటల పాటు విక్రయాలు**

ఉదయం 10 గంటల నుంచి షాపులు అందుబాటులోకి రానున్నాయి. రాత్రి 10 గంటల వరకు అమ్మకాలు సాగనున్నాయి. అంటే రోజులో 12 గంటల పాటు మద్యం అమ్మకాలు చేయనున్నారు అన్నమాట. గతంలో వైసిపి ప్రభుత్వం మద్యం దుకాణాలు తెరిచేటప్పుడు రకరకాల సమయాలు తెరపైకి వచ్చాయి. ఇప్పుడు ప్రైవేటు మద్యం దుకాణాలు కావడంతో వీలైనంత విక్రయాలు పెంచేలా ఈ సమయం కేటాయించారు. అయితే దుకాణాల నిర్వహణకు సంబంధించి ప్రజల నుంచి అభ్యంతరాలు కూడా స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు అభ్యంతరాలు ఉంటే ఆ షాపును వేరే ప్రాంతాలకు తరలించేందుకు ఉన్న మార్గాన్ని సైతం ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# పోలవరంపై ప్రభుత్వం కీలక ఆదేశాలు



అమరావతి : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కూటమి సర్కారు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టు నిర్మాణాన్ని 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టు కంపెనీలు మేఘా, బావర్‌ను ఆదేశించింది.ప్రాజెక్ట్ మెయిన్ డ్యాం పనులకు కేంద్ర ప్రభుత్వం రూ.2,348 కోట్లు అడ్వాన్స్‌గా చెల్లించింది. డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని నవంబర్ 1న ప్రారంభించి 2025 నవంబర్ వరకు పూర్తి చేయాలని పేర్కొంది.

**డయాఫ్రం వాల్ పనులు అప్పటినుంచే..**

పోలవరం ప్రాజెక్టులో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబరులో ప్రారంభించి 2025 నవంబరు నాటికి పూర్తి చేయాలని జలవనరులశాఖ ప్రణాళిక రూపొందించింది. అవసరమైన పరిశోధనలు, పరీక్షలు పూర్తి చేసుకుని డిజైన్లు రూపొందించుకుని ప్రధాన డ్యాం నిర్మాణం మొత్తం 2025 నవంబరులో ప్రారంభించి 2027 జులై నాటికి పూర్తి రూపం ఇవ్వాలని ప్రతిపాదించారు. పోలవరం అధికారులు, నిర్మాణ ఏజెన్సీ తదితరులు కలిసి ప్రాథమికంగా ఈ షెడ్యూలును రూపొందించారు. డయాఫ్రంవాల్ డిజైన్లను అఫ్రి డిజైన్ కన్సల్టెన్సీ అక్టోబరు 16 నాటికి పూర్తి చేసి పోలవరం ప్రాజెక్టు అథారిటీకి సమర్పించనుంది. ఈ డిజైన్లపై నవంబరు మొదటివారంలో జరిగే వర్క్‌షాపులో చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. కేంద్రజలసంఘం, విదేశీ నిపుణుల బృందం ఈ డిజైన్లను నవంబరు 15వ తేదీలోపు ఆమోదించాల్సి ఉంటుంది. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణంలో మెటీరియల్‌ను ఎలా సమ్మిళితం చేయాలన్నదానిపై తిరుపతి ఐఐటీ నిపుణులు ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు. వర్క్‌షాపులో వాటిని సమర్పించి చర్చిస్తారు. డయాఫ్రం వాల్ కట్టడంలో ప్యానెల్ నిర్మాణానికి కట్టర్‌ను ఏర్పాటు చేసేలా ప్లాట్‌ఫాం డిసెంబరు ప్రారంభానికి సిద్ధమవుతుంది. మిగిలిన కట్టర్ల ఏర్పాటుకు అవసరమైన ప్లాట్‌ఫాం నిర్మాణం డిసెంబరు నెలలోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. మూడు ట్రెంచి కట్టర్‌లను రప్పిస్తున్నారు. తొలి కట్టర్ డిసెంబర్ 1వ తేదీ నాటికి పోలవరం చేరుతుంది.

**అచ్చెన్న కీలక వ్యాఖ్యలు**

పోలవరం ప్రాజెక్టుకు 2500కోట్లు వచ్చాయని, పోలవరం 2027కు పూర్తి చేస్తామని వెల్లడించారు. అమరావతిలో నవంబర్‌లో పనులు మొదలు పెడుతున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. లిక్కర్ పాలసీపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదని అన్నారు. మద్యం తయారీ అమ్మకాన్ని దగ్గర పెట్టుకుని జగన్ అడ్డంగా దోచుకున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. లిక్కర్‌లో 40 వేలకోట్లు దోచుకున్నారని, 60 రూపాయలు వున్న క్వార్టర్ బాటల్ 250కి అమ్ముకున్నాడని విమర్శించారు. ఏపీలో వ్యవస్థలను సర్వ నాశనం చేశారన్నారు. ఇసుక రీచ్‌లు రేపట్నుంచి మొదలవుతాయని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. పది రోజుల్లో ఇసుక సమస్య తీరుతుందన్నారు. నేరుగా ఇసుకను రీచ్‌లో నుంచే కొనుగోలు చేసే విధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇసుకను జగన్ గుప్పెట్లో పెట్టుకుని దోచుకున్నాడని ఆరోపించారు. 120రోజుల్లో పాలనలో కూటమి ప్రభుత్వం ఓ నమ్మకాన్ని కల్పించిందని అన్నారు. వర్షాల వల్ల ముంపునకు గురైతే విజయవాడలో బాధితులకు 15 రోజుల్లోనే పరిహారం ఇచ్చామని గుర్తు చేశారు. ఒక ప్రణాళిక బద్ధంగా పని చేసి ఉభయ గోదావరి జిల్లాలను అభివృద్ధి చేస్తామన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అధికారులు పాల్గొని ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించాలి

- విత్తనాలు అమ్మే షాపులపై తనిఖీలు నిర్వహించాలి
- పిజిఆర్ఎస్ లో వచ్చే అర్జీలు రీఓపెనింగ్, పెండెన్సీ లేకుండా చర్యలు: జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి



ఏలూరు,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 16 : జిల్లాలో ఈనెల 18వ తేదీ నుండి రీ సర్వేపై రెవిన్యూ అధికారులు గ్రామ సభలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని ఆర్డీవోలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో సివిల్ సప్లయి, రెవిన్యూ అధికారులతో రేషన్ పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు రీఓపెనింగ్ పై వచ్చిన అర్జీలు, రీ సర్వే గ్రామ సభలు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ రేషన్ దుకాణాలను, ఎమ్మెల్సీపాయింట్లనుండి నాణ్యమైన నిత్యావసర సరుకులు పంపిణీ జరిగేలా సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించాలని రెవిన్యూ, సివిల్ సప్లయి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో, ఎమ్మెల్సీ పాయింట్లను, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పెట్రోల్ బంకులు, వంట గ్యాస్ గోదాములను, ధాన్యం కొనుగోలు చేసే రైస్ మిల్లులను, గోనె సంచుల పంపిణీ, సిసి కెమేరాల ఏర్పాట్లు, తదితర అంశాలపై జాయింట్ దిశా, నిర్ధేశం చేశారు. రేషన్ కు సంబంధించిన అంశాలపై మండల పరిధిలో సమన్వయ కమిటీల ద్వారా సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతినెలా పదో తేదీ నాటికి రేషన్ సరుకుల పంపిణీ పూర్తిచేయాలని పేర్కొన్నారు. నెలలో ఒకసారైనా రెవిన్యూ డివిజనల్ అధికారులు తనిఖీలు నిర్వహించి ఫీడ్ బ్యాక్ నివేదికను అందజేయాలని తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న కందిపప్పు, పంచదార సక్రమంగా పంపిణీ జరుగుతున్నదీ లేనిదీ పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసే గోనె సంచులు డ్యామేజ్ లేకుండా పరిశీలించాలన్నారు. రైస్ మిల్లులకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం గోనెసంచులను సిద్ధం చేయాలన్నారు. రైస్ మిల్లులను కూడా ఆర్డీవోలు తనిఖీలు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన పొలం పిలుస్తోంది ద్వారా రైతుల అవగాహన కార్యక్రమానికి ఆర్డీవోలు హాజరై రైతులకు తగు సూచనలు ఇవ్వాలన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించిన ఎక్కువ సమస్యలున్న మండలాల్లో ఫీడ్ బ్యాక్ ను తీసుకోవాలని, చింతలపూడిలో చెక్ పోస్టును ఏర్పాటు చేస్తున్నట్లు కూడా తెలిపారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలకు సంబంధించిన వివరాలను సేకరించి పరిష్కరించాలన్నారు. నాణ్యతాలోపం ఉన్న విత్తనాలు అమ్మే షాపు పై తనిఖీలు చేసి షాపు యజమానులపై చర్యలు తీసుకొని నివేదికను అందజే యాలన్నారు. రేషన్ బియ్యం రాత్రివేళలో అక్రమంగా తరలించే వారిపై సంబంధిత అదికారులు నిఘాపెట్టి తనిఖీలు ముమ్మరం చేసి సరుకును స్వాధీనపర్చుకొని వారిపై చర్యలు తీసుకోవాలని జెసి ఆదేశించారు. అక్రమంగా నిల్వచేసే రేషన్ బియ్యం స్పాట్ లను విఆర్ఓ ల ద్వారా గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీ మండలాల్లో కుల ధరఖాస్తులు పెండింగ్ ఎక్కువగా ఉన్నాయని వాటిపై రివ్యూచేసి పెండింగ్ లేకుండా చూడాలన్నారు. బివన్ డివన్ పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చే అర్జీలు రీఓపెనింగ్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని వీటిని అధికమించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి బుధవారం మండల సమన్వయ కమిటీ మండలాల్లో ఏర్పాటుచేసి రీ ఓపెనింగ్ కేసులపై చర్చించుకోవాలన్నారు. సమావేశంలో ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం ఆర్డీవోలు అచ్యుత అంబరీష్, వాణి, కె. అద్దయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ హాబీబ్ భాషా, పౌర సరఫరాల జిల్లా మేనేజరు శ్రీలక్ష్మి, జిల్లాపౌర సరఫరాల అధికారి ఆర్. సత్యనారాయణ రాజు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం: బుంగ సంజయ్



మండపేట(రాయల్ జర్నలిజం) : ఎన్నో పోరాటాలకు స్ఫూర్తి ప్రదాత, ఉద్యమ సూరీడు కృష్ణ మాదిగ పై అనుచిత వాఖ్యలు చేస్తే మహాసేనా రాజేష్ ను కనిపించిన చోటే బట్టలూడదీసి కొట్టాల్సి వస్తుందని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ హెచ్చరించారు. మండపేట లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాకినాడ లో నిర్వహించిన ఓ సమావేశంలో మహాసేనా రాజేష్ కృష్ణ మాదిగ పై అనుచిత వాఖ్యలు చేశారన్నారు. ఆయన్ను బిజ్జలదేవ్ తో పోలుస్తూ కించ పరిచే విధంగా మాట్లడారన్నారు. తాను గొడవ కు వెళుతున్నాననీ తనతో గొడవ కు ఎవరోస్తారంటూ కులాల మధ్య విద్వేషాలు రెచ్చ గొట్టే ప్రయత్నం చేసారనీ విమర్శించారు. ఇప్పటి వరకు కారెం శివాజీ, హర్ష కుమార్, మల్లెల వెంకట్రావు వంటి ఎందరో నేతలు వారి ఆలోచన విధానాలు మేరకు వారు నమ్మిన సిద్ధాంతం పై రాజ్యాంగ బద్ధంగా పోరాటాలు చేశారే తప్పితే ఇలా రాజేష్ లా గొడవలకు ఏనాడూ ఉసిగోల్పలేదన్నారు. ఎన్నికలకు ముందు టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలను తీవ్రంగా విమర్శించిన రాజేష్ ఆ తరువాత కూటమి లో చేరారన్నారు. ఆపై పిచ్చి పిచ్చి ఆలోచనలతో జనసేన పార్టీపై అనుచిత వాఖ్యలు చేశారన్నారు. దీంతో ఇంటా బయటా తీవ్ర విమర్శలు రావడంతో ఇప్పుడేం చేయాలో పాలుపోక ఎమ్మార్పీఎస్ ఉద్యమం పైనా, మంద కృష్ణ మాదిగ పైనా వివాదాస్పద వాఖ్యలు చేస్తున్నాడన్నారు. వీటిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మూడు దశాబ్దాలుగా మాదిగలకోసం పోరాడుతున్న మహానేత కృష్ణమాదిగ అన్నారు. అటువంటి వ్యక్తి పై మరోసారి తప్పుడు వాఖ్యలు చేస్తే నాలుక తెగ్గోస్థామని హెచ్చరించారు. రాజేష్ తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం జాతిని పణంగా పెడుతున్నాడని మండిపడ్డారు. ఇకనైనా ఈ రాజకీయాలు మానుకోవాలన్నారు. మాల మాదిగ లు వర్గీకరణ ఫలాలు కోసం పోరాటాలు చేస్తున్నారే తప్పితే సమస్యలు వస్తే మాత్రం అన్నదమ్ముల్లా కలిసిపోయి పరిష్కారం చేసుకుంటున్నారన్నారు. ఇప్పుడు రాజేష్ మహాసేన ఈ సిద్ధాంతాలను పక్కన బెట్టి ఉద్యమాలు మాటున మాలలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. ఇతని మాయ మాటలు నమ్మవద్దని మాలలకు హితవు పలికారు. ఇతని తప్పుడు విధానాలు కారణంగా రాజకీయ గుర్తింపు కోల్పోయి ఇప్పుడు ఇలా వ్యవహరిస్తున్నాడు తప్పితే ఇతనిలో నీతి లేదన్నారు. రోజుకో మాట తో రాజేష్ ఎప్పుడో విలువలు కొల్పోయాడన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పులు తెలుసుకుని కృష్ణ మాదిగ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో మాదిగల చేతిలో మహాసేన కు ఘోర పరాభావం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండపేట 7వ వార్డు కౌన్సిలర్ సవరపు సతీష్, మండపేట నియోజకవర్గ టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షులు మందపల్లి దొరబాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జంగి సుధాకర్ మాదిగ, కోన సీమ జిల్లా అధికార ప్రతినిధి మందపల్లి శ్రీనుబాబు, ఎం.ఎస్.ఎఫ్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బుంగ సునీల్ దత్, ముమ్మిడివరపు నారాయణరావు, పల్లేటి సతీష్, ముమ్మిడివరపు త్రిమూర్తులు, బుంగ లాజరు, రాయి దొరబాబు, ఇండిగిమిల్లి ప్రసాద్, డివస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల పటిష్టానికి నిరంతర కృషి: ఎమ్మెల్యేనానాజీ



కాకినాడ రూరల్ ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 16 : కాకినాడ గ్రామీణ శాసనసభ నియోజకవర్గ పరిధిలో గల అన్ని గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. రమణయ్యపేట గ్రామంలో ఆర్థిక సంఘం, స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల కోరుతూ మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ రూరల్ మండలంలో ఆరు గ్రామపంచాయతీలకు గత 13 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి అని అన్నారు. ఆయా పంచాయతీలకు స్టాంప్ డ్యూటీ నిధులు కూడా విడుదల కాకపోవడంతో సంబంధిత శాఖ ఉన్నతాధికారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఆయా పంచాయతీలలో బిల్డింగ్ నిర్మాణాలు నిమిత్తం కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఫీజులు వసూలు చేస్తుందని సంబంధిత గ్రామాలకు వాటా ఇవ్వవలసి ఉందని అవి కూడా విడుదల కాకపోవడంతో పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి ఆయా పంచాయతీలలో నెలకొందని అన్నారు. చితికిపోయిన గ్రామీణ అభివృద్ధి, అస్తవ్యస్తమైన పంచాయతీ వ్యవస్థలను ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గాడిలో పెడుతున్నారని అన్నారు. ఆ దిశగా నియోజకవర్గంలో అన్ని గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసి అభివృద్ధి చేయనున్నట్లు నానాజీ తెలిపారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ రమణయ్యపేట గ్రామపంచాయతీకి ఎన్నికలు జరగకపోవడంతో ఆర్థిక సంగ నిధులు గత మూడు సంవత్సరాలుగా రూ. ఏడున్నర కోట్లు నిలిచిపోయాయని అన్నారు. అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా స్టాంపు డ్యూటీ నిధులు కూడా విడుదల కావడం లేదని అన్నారు. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కూడా గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన విధులను కూడా విడుదల చేయడం లేదని అన్నారు. గ్రామపంచాయతీని కాకినాడ నగర పాలక సంస్థలో విలీనం చేయాలంటే చేయండి లేదా పంచాయతీకి ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్యే నానాజీని కోరినట్లు అడబాల తెలిపారు. చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు, అడబాల సత్యనారాయణ ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఉన్నారు.

# తడి చెత్త సేకరణపై శ్రద్ధ కనబరచాలి



కాకినాడ ,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 16 : 13వ వార్డు రెవెన్యూ కాలనీలో గల ఆర్గానిక్ కంపోస్టు ప్లాంట్,సంజయ్ నగర్లలో ఉన్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్టు మేనేజ్మెంట్ ప్లాంట్ను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన పరిశీలించారు. కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ కంపోస్టు ప్లాంట్లలో తడి చెత్తను కంపోస్టుగా మార్చే విధానాన్ని కమిషనర్ పరిశీలించారు. ఏ విధంగా ఆ ప్రకియ జరుగుతున్నదీ అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తవుతోన్న కంపోస్టును మొక్కలకు ఎరువుగా వినియోగిస్తున్నామని అక్కడి సిబ్బంది కమిషనర్ భావనకు వివరించారు. రానున్న రోజుల్లో బయో మెథనేషన్ ప్రక్రియ ద్వారా తడిచెత్తను గ్యాసుగా మార్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని కమిషనర్ తెలిపారు. దీనిలో భాగంగా ప్రజారోగ్య, ఇంజినీరి ంగ్ విభాగం సిబ్బంది తడి చెత్త సేకరణ మెరుగు చేసి కంపోస్టుగా మార్చే శాతం పెంచడానికి చర్యలు తీసుకో వాలని కమిషనర్ ఆదేశించారు. ఇంటింటా తడి,పొడి చెత్తను వేర్వే రుగా తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట ఈఈ కామేశ్వరరావు, ఏఈ నాగేశ్వర రావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృథ్వీ చరణ్,వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ఉన్నారు.

# జిల్లాలో 32 ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరకే పామాయిల్, సన్ ఫ్లవర్...

**ప్రతినెలా ఒకటో తేదీ నుంచే నిత్యావసర సరుకుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలి:జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి**



ఏలూరు,రాయల్ జర్నలిజం, అక్టోబర్ 16 : జిల్లాలో ప్రతినెలా ఒకటో తేదీనుంచే నిత్యవసర వస్తువులు పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అధ్యక్షతన పౌరసరఫరాల శాఖ అధికారులు, సిబ్బంది , చౌక ధరల దుకాణం డీలర్ల ప్రెసిడెంట్ , మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ ఆపరేటర్లు, వివిధ ఆయిల్ వర్తక సంఘాల, చాంబర్ ఆఫ్ కామర్స్ యాజమాన్యంతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌక ధరల దుకాణం మరియు ఎండియూ ఆపరేటర్లకు కందిపప్పు ఎక్కువ సబ్సిడీ ఉండుటచే ముందుగానే విడిపించి , ప్రతినెలా ఒకటవ తేదీ నుండి పదవ తేదీ లోపు కార్డుదారులందరికీ పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిత్యవసర సరుకు లు అన్నియు ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు ధరలను అదుపులోనికి తెచ్చే విధంగా చర్య లను తీసుకోవడం జరిగిం దన్నారు. ఇప్పటికే జిల్లాలో 32 పామాయిల్ , సన్ ఫ్లవర్ తక్కు వ ధరతో అంది ంచే ప్రత్యేక కౌంట ర్లను ఏర్పాటు చేయటం జరిగిం దన్నారు. గతం లోనే అన్ని రైతు బజా ర్లలో, డి మార్ట్, మోర్, రిలయన్స్ తదితర మార్కెట్లలో బియ్యం , కందిపప్పు లను సబ్సిడీపై ప్రజలకు బాటులో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. సత్య నారాయణ రాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శ్రీలక్ష్మి ,ఛాంబర్ ఆఫ్ కామర్సు ప్రెసిడెంట్ నేరెళ్ళ రాజేంద్ర, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఇస్రో గుర్తించింది.. మీకు కన్పించలేదా?

(మొదటి పేజీ తరువాయి)

ఈసందర్భంగా పంజాబ్, హరియాణా ప్రభు త్వాల తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసింది. "ఇది రాజకీయ అంశం కాదు. హరియాణా దాఖలు చేసిన అఫిడవిట్ చూశాం. అందులో మా ఆదేశాలు పాటిస్తున్నట్లు లేదు. సీఏక్యూఎం ఆదేశాలను ఉల్లంఘించి పంట వ్యర్థాల దహనానికి పాల్పడుతున్నవా రిపై పంజాబ్ ప్రభుత్వం గత మూడేళ్లుగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఎందుకు?" అని ధర్మాసనం ప్రశ్నించింది. 'పంట వ్యర్థాల దహనం కారణంగా ఏ ప్రాంతంలో మంట లు చెలరేగు తున్నాయో, ఎంత పరిమాణంలో ఉన్నాయో.. ఇలా అన్ని వివరాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మీకు ఎప్పటి కప్పుడు సమాచారం అందిస్తూనే ఉంది. అలాంటప్పుడు మంటలు చెలరేగిన ప్రాంతాలను గుర్తిం చకలేకపోతు న్నామని మీరు చెప్పడం సరికాదు. కేవలం నామమాత్ర ంగా జరిమానాలు విధిస్తామంటే సరిపోదు. కఠిన చర్యలు తీసుకోవాలి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఉల్లంఘ నల కట్టడిలో విఫలమైనందుకు గానూ పంజాబ్, హరి యాణా ప్రభుత్వ అధికారులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని గాలి నాణ్యతా మేనేజ్మెంట్ కమిషన్ను ఆదేశించింది. అంతేగాక.. అక్టోబరు 23న ఇరు రాష్ట్రాల ప్రధాన కార్యద ర్శులు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరై దీనిపై వివరణ ఇవ్వాలని సమన్లు జారీ చేసింది. దేశ రాజధాని దిల్లీలో ప్రతీ శీతాకా లం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హరియా ణాల్లో పంట వ్యర్థాల దహనమే ప్రధాన కారణంగా మారు తోంది. దీనిపై కొంతకాలంగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది.

# కూటమి ప్రభుత్వంతో పల్లెల్లో అభివృద్ధి పండుగ



మండపేట(రాయల్ జర్నలిజం) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామాలను సాకారం చేసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ఉఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నడుం బిగించారని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. పల్లె పండుగ పేరుతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారనీ చెప్పారు. రాయవరం మండలంలో వెదురుపాక, రాయవరం, వెంటూరు గ్రామాలలో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వేగుళ్ళ బుదవారం భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గడచిన ఐదేళ్లకాలంలో గ్రామాలు కనీస అవసరాలకు నోచుకోలేదన్నారు. నిధులను ప్రక్కదారి పట్టించటంతో పంచాయితీలు నిధుల కొరతతో విలవిల్లాడాయన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు అధికారంలో ఉండాలని సూచించారు. ఇకపై అభివృద్ధి పనులు చేస్తూ, పేదలకు అండగా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

# ఘనంగా మహబూబ్ సుభాని ఉర్సు మహొత్సవం



మండపేట(రాయల్ జర్నలిజం): మండపేట గాంధీనగర్ రావుల పేటల్లో వున్న హజరత్ మహబూబ్ సుభానీ వారి ఊర్సు మహొత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఇరాక్ లోని బాగ్దాద్ నగరం లో వున్న ఇస్లాం మత ప్రబోధకులు, సూఫీ మహబూబ్ సుభాని వారి గందోత్సవం ఇక్కడ ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో గాంధీనగర్ మహబూబ్ సుభాని నగర్ లో వున్న హాబీబీయ గౌసీయా అన్వరుల్ వులుం ఉర్దూ పాఠశాల వద్ద గల హజరత్ మహబూబ్ సుభాని జెండా వద్ద 26 వ ఉర్సు వేడుకలు జరిగాయి. అలాగే రావులపేట లోని జెండా వద్ద 34 వ ఊర్సు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా జెండా లను పట్టణంలో ఊరేగించారు. సంప్రదాయ బద్ధంగా ఫకీర్ ల మేళా నిర్వహించారు. ఆయా చోట్ల మండపేట జామియా మస్జిద్ ఇమామ్ గులాం మొహమ్మద్ ముర్షిద్ రజ్వీ ఆద్వర్యంలో పాతేహ ప్రార్ధనలను నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా పెద్ద సంఖ్య లో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవారి ఊరేగింపు



సీతానగరం (రాయల్ జర్నలిజం) దసరా నవరాత్రుల సందర్భంగా ముగింపు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన సీతానగరంలోని స్థానిక వెల్లంపేటలో అమ్మవారిని బుధవారం ఘనంగా ఊరేగించారు. ఈ ఊరేగింపులో భాగంగా అమ్మవారిని ఆలయం వద్ద పూలమాలతో అలంకరించిన వాహనంపై ఎక్కించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అలాగే తీర్మారో మానవ సంచి తో రకరకాల వేషాలతో ఊరేగిస్తూ అలాగే శివుని వేషాలు శక్తి వేషాలు డబ్బులుతో శివ కైలాసం తాండవాళ్ళతో ప్రత్యేకంగా ఊరంతా పాల్గొని, అమ్మవారి నిమజ్జనం నిర్వహించారు, . ఈ కార్యక్రమంలోని గ్రామంలో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి సేవించారు ఈ గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాలనుండి కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం సభ్యులు ,ఆడపడుచు, చుట్టాలు తో సహా వచ్చి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం పాల్గొని అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలిపారు.

# 'హంటర్ కిల్లర్స్' వచ్చేస్తున్నాయ్!

న్యూఢిల్లీ : చైనా, పాకిస్థాన్‌ల వెంబడి సరిహద్దులు, హిందూ మహాసముద్ర ప్రాంతాల్లో సైనిక శక్తిని పెంచుకునే దిశగా భారత్ మరో ముందడుగు వేసింది.దీనికోసం ఆకాశంలో నిరంతరం నిఘాపెట్టే 'హంటర్ కిల్లర్' డ్రోన్లను రంగంలోకి దించనుంది. ఈ మేరకు అత్యాధునిక ఎంక్యూ-9బీ సాయుధ ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలు చేసేందుకు అమెరికాతో కీలక ఒప్పందం చేసుకుంది. అమెరికన్ డిఫెన్స్ మేజర్ జనరల్ అటామిక్స్ నుంచి దాదాపు 33,615 కోట్ల వ్యయంతో 31 ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు ఈ ఒప్పందం కుదిరింది. ఢిల్లీలో భారత రక్షణశాఖ ఉన్నతాధికారులు మంగళవారం ఈ డీల్‌పై సంతకాలు చేశారు.అమెరికా నుంచి ఎంక్యూ-9బీ సాయుధ డ్రోన్ల కొనుగోలుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ (సీసీఎస్) గతవారం ఆమోదం తెలిపింది. దీంతో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు కొన్ని వారాల ముందే ఈ డీల్ ఖరారైంది. ఈ 31 డ్రోన్లలో భారత నౌవికాదళానికి 15, వాయుసేనకు 8, సైన్యానికి 8 చొప్పున కేటాయి స్తారు. ఎంక్యూ-9బీ 'హంటర్ కిల్లర్' డ్రోన్ అనేది ఎంక్యూ-9 'రీపర్' డ్రోన్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షన్. 2022 జూలైలో అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్ నడిబొడ్డున అల్-ఖైదా నాయకుడు అల్-జవహరిని మట్టుబెట్టిన హెల్‌ఫైర్ క్షిపణిని ప్రయోగించింది ఎంక్యూ-9 డ్రోన్ నుంచే. దాన్ని అప్‌గ్రేడ్ చేసి ఎంక్యూ-9బీ డ్రోన్లను తీసుకొ చ్చారు. ఇవి ఎక్కువ ఎత్తులోనూ ఏకబిగిన 35 గంటలకుపైగా గాల్లో ఎగరగలవు. నాలుగు హెల్‌ఫైర్ క్షిపణులు, 450 కిలోల వరకు బాంబులను మోసుకెళ్లగలవు.

# దక్షిణ కోస్తా, రాయలసీమ దిశగా కదులుతున్న వాయుగుండం, నెల్లూరు, తిరుపతిలో భారీ వర్షాలు



అమరావతి : దక్షిణ బంగాళాఖాతం మధ్య భాగంలో బలపడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారింది.వాయుగుండం గురువారం తెల్లవారుజామునకు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేస్తోంది.దీని ప్రభావంతో దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 40- 60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని అధికారులు సూచించారు.వాయుగుండం ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలో బుధవారం కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు, మిగిలిన చోట్ల అక్కడక్కడ మోస్తరు వర్షాలు, ఎల్లుండి కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, స్పెషల్ సీఎస్ సిసోడియా వాతావరణ పరిస్థితులను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు జారీచేశారు. ప్రజలకు హెచ్చరిక సందేశాలు జారీ చేసే విధానంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.అధికారులు కమ్యూ నికేషన్ సిస్టమ్‌లో ఎక్కడ లోపం లేకుండా చూసుకోవాలన్నారు.కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతిన్నప్పుడు వినియోగించే శ్యాటిలైట్ ఫోన్స్ పని తీరు ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లాల్లో అత్యవసరమైతే శ్యాటిలైట్ ఫోన్స్ వినియోగించడానికి ఏర్పాట్లు చేసినట్లు మంత్రికి వివరించారు.భారీవర్షాలతో పొంగిపొర్లే రోడ్లు , కల్వర్టులు, మ్యాన్ హోల్స్ కు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. ఒరిగిన విద్యుత్ స్థంబాలు, తీగలు, చెట్లు, హోర్డింగ్స్ క్రింద ఉండరాదన్నారు. పాత భవనాలు వదిలి ముందుగానే సురక్షిత భవనాల్లోకి వెళ్ళాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెన్నా పరీవాహక లోతట్టు ప్రాంతప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**16 అక్టోబర్, బుధవారం**

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి మరియు ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**17 అక్టోబర్, గురువారం**

పార్వతీపురం మన్యం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**18 అక్టోబర్, శుక్రవారం**

విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**భారీ వర్షాలు..**

బుధవారం రాష్ట్రంలో కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలతో సహా నైరుతి, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో గంటకు 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. గురువారం తర్వాత ఈదురు గాలులు క్రమంగా తగ్గుముఖం పడతాయని ఐఎండీ తెలిపింది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఆగ్నేయ భాగం నుంచి పశ్చిమ, వాయవ్య దిశగా పయనించి మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.కోస్తాంధ్ర, యానాంలో మంగళవారం రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయని, విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.దక్షిణాది రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలో కూడా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం ఉదయానికి పదుల సంఖ్యలో చోట్ల భారీ వర్షం కురిసింది.

**నెల్లూరులో భారీ వర్షం**

నెల్లూరు జిల్లా కావలిలో 15 సెంటీమీటర్లు, అద్దంకి (బాపట్ల)లో 14 సెంటీమీటర్లు, కందుకూరులో 12 సెంటీమీటర్లు, యానాంలో 9 సెంటీమీటర్లు, ఆత్మకూరులో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.రాయలసీమ ప్రాంతంలో వైఎస్సార్ కడప జిల్లా కోడూరులో 10 సెంటీమీటర్లు, సూళ్లూరుపేట, గూడూరు (తిరుపతి)లలో వరుసగా 7 సెంటీమీటర్లు, 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మంగళవారం భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) తెలిపింది.గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, కర్నూలు జిల్లాల్లోనూ ఇదే వాతావరణం ఉంటుందని తెలిపింది. అలాగే తీరం వెంబడి గంటకు 55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

# 550 ఏళ్లు.. బిష్ణోయిలకు - కృష్ణజింకలకు మధ్య ఉన్న బంధం ఇదే!

న్యూఢిల్లీ : 1998లో జరిగిన రెండు కృష్ణజింకల హత్య.. బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ను నేటికీ వెంటాడుతూనే ఉంది. హమ్ సాత్ సాత్ హై సినిమా షూటింగ్ సమయంలో జోధ్ పూర్ సమీపంలో రెండు కృష్ణజింకల ను సల్మాన్ ఖాన్ తో కలిసి పలువురు హత్య చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ , సల్మాన్ ఖాన్‌లకు బెదిరింపులు పెరిగాయి. గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయి చాలాసార్లు సల్మాన్ ఖాన్ ను చంపాలని ట్రై చేశాడు. బహిరంగంగానే అతడిని చంపేస్తానని చెప్పాడు కూడా. ఈ క్రమంలో ఇటీవలే బాబా సిద్ధిఖీ హత్యకు గురైన విషయం తెలిసిందే. అసలు బిష్ణోయిలకు కృష్ణజింకలంటే ఎందుకంత గౌరవం. వాటిని ఎందుకు అంతలా ఆరాధిస్తారు. సల్మాన్ ఖాన్ పై బిష్ణోయిలకు అంత కోపం దేనికి ? కృష్ణ జింకల్ని చంపినందుకే సల్మాన్ ఖాన్ ను చంపాలని లారెన్స్ బిష్ణోయ్ అనుకుంటున్నాడా? లేక అతడిని చంపడం ద్వారా.. గ్యాంగ్ స్టర్ గా ఎదగాలని ఇదంతా చేస్తున్నాడా? ఇలాంటి ప్రశ్నలు చాలామంది మెదడులలో మెదులుతూ ఉన్నాయి.

**550 ఏళ్ల నాటి బంధం**

బిష్ణోయ్ అనేది ఒక మతం కాదు. ఒక సంఘం. 15వ శతాబ్దంలో గురు జంభేశ్వర్ (జంబాజీ) బిష్ణోయ్ సంఘాన్ని స్థాపించారు. 29 సూత్రాలతో జంబాజీ ఈ సంఘంలో ఉన్నవారికి మార్గనిర్దేశం చేశారు. అతని బోధనలు.. వన్యప్రాణులు, వృక్షసంపద, వాటి సంరక్షణను సూచిస్తాయి. బిష్ణోయ్ తత్వశాస్త్రంలో చెప్పిన ప్రధాన సిద్ధాంతాల్లో ఒకటి.. కృష్ణజింకల్ని రక్షించుకోవడం అని 2018లో బిష్ణోయ్ కమ్యూనిటీ సభ్యుడు రామ్ స్వరూప్ చెప్పాడు. జంబాజీ మరణించేముందు.. కృష్ణజింకల్ని తన పునర్జన్మగా భావించాలని చెప్పారట. అప్పటి నుంచి బిష్ణోయ్ లుగా మరణించినవారు జింకలుగా పునర్జన్మ పొందుతారని ఆ సంఘంలో ఉన్నవారు నమ్ముతారు. ఈ విషయాన్ని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా లాస్ ఏంజెల్స్ చరిత్రకారుడు వినయ్ లాల్ బిష్ణోయిలపై జరిపిన పరిశోధనలో చెప్పారు. ఇలా కృష్ణజింకలతో



బిష్ణోయిలకు ఉన్న బంధం 550 ఏళ్ల నాటిది.రాజస్థాన్ కు చెందిన అనిల్ బిష్ణోయ్ అనే రైతు, కార్యకర్త 10 వేల కృష్ణజింకలు, చింకరాలను రక్షించాడు. ఓసారి కృష్ణజింకల్ని వేటాడిన ఓ వేటగాడు.. 5 జింకల్ని చంపాక అతని తలపై తుపాకీని గురిపెట్టాడు. జింకల్ని రక్షించేందుకు తన ప్రాణాల్ని సైతం అర్పించేందుకు కూడా అతను వెనుకాడలేదని నాడు ఓ నేషనల్ మీడియా కథనాన్ని ప్రచురించింది. ఆ తర్వాత ఒక ఇంటర్వ్యూలో అతను కూడా ఏదే చెప్పుకొచ్చాడు.

**జోధ్ పూర్ మహారాజు హత్యాకాండ**

1730లో జోధ్ పూర్ సమీపంలోని ఖేజర్లీ గ్రామంలో చెట్లను నరకకుండా అడ్డుపడిన 362 మంది బిష్ణోయిలు హత్యకు గురయ్యారు. అప్పటి జోధ్ పూర్ మహారాజు అభయ్ సింగ్ ఆదేశాలతో ఈ హత్యాకాండ జరిగింది. అమృతాదేవి అని మహిళ నేతృత్వంలో బిష్ణోయ్ సంఘం ప్రతిఘటించింది. ఇదే 1973 చిప్కో ఉద్యమానికి ఊతమిచ్చింది.శతాబ్దాల కాలంగా బిష్ణోయిలు కృష్ణజింకలు, చింకరాలు, వృక్షసంపదతో మమేకమై ఉన్నారు. బిష్ణోయిల్లో ఉన్న ఆడవాళ్లు.. తల్లిలేని జింకలకు స్వయంగా పాలిచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి.

# శబరిమల వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్



అమరావతి : శబరిమల వెళ్లే భక్తులకు కేరళ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోని భక్తులు కూడా అయ్యప్పను దర్శనం చేసుకోవచ్చని పినరయి విజయన్ ప్రభుత్వం ప్రకటించింది.వర్చువల్ బుకింగ్‌పై విపక్షాలు, భక్తుల నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం కావడంతో విజయన్ దీనిపై అసెంబ్లీలో ప్రకటన చేశారు. రిజిస్ట్రేషన్ లేకుండా నేరుగా వచ్చిన వారికి కూడా దర్శన సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.అంతకుముందు శబరిమల మండలం-మకరవిళక్కు తీర్థయాత్ర సీజన్‌లో ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా మాత్రమే యాత్రికులను అనుమతించాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించింది. రోజుకు గరిష్టంగా 80 వేల మంది భక్తులను అనుమతించేలా సౌకర్యాలు కల్పించాలనుకుంది. అయితే ఇప్పుడు ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. వర్చువల్ క్యూ బుకింగ్ లేకుండా శబరిమల దర్శనం చేసుకునే భక్తులకు కూడా అయ్యప్ప స్వామి ఆలయంలో సాఫీగా దర్శనం కల్పిస్తామని కేరళ ప్రభుత్వం మంగళవారం స్పష్టం చేసింది.వచ్చే తీర్థయాత్రల సీజన్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే దర్శనం కల్పించాలన్న గతంలో తీసుకున్న నిర్ణయాన్ని విస్తృత నిరసనల మధ్య పినరయి విజయన్ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. (ఆన్‌లైన్) రిజిస్ట్రేషన్ లేకుండా వచ్చే యాత్రికులకు కూడా సులభ దర్శనం కోసం సౌకర్యాలు కల్పిస్తామని... ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోని వారికి, సిస్టమ్ గురించి తెలియకుండా వచ్చిన వారికి దర్శనం కల్పిస్తామని సీఎం పినరయి చెప్పారు.గత యాత్రికుల సీజన్‌లోనూ కొండ గుడిలో ఇలాంటి సౌకర్యాలు కల్పించామని తెలిపారు. అయితే, ముఖ్యమంత్రి తన సంక్షిప్త ప్రసంగంలో, వర్చువల్ క్యూ బుకింగ్‌తో పాటు మునుపటి సంవత్సరంలో మాదిరిగానే స్పాట్ బుకింగ్ సిస్టమ్‌ను నిర్వహిస్తారా లేదా అనేది స్పష్టంగా చెప్పలేదు. అక్టోబరు 5న జరిగిన సమావేశంలో శబరిమలలో యాత్రికుల స్పాట్ బుకింగ్‌ను అనుమతించడంపై చర్చించినట్లు ఆయన తెలిపారు.కొండ గుడికి చేరుకునే భక్తులందరికీ సురక్షితమైన, సాఫీగా దర్శనం కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమావేశంలో చర్చించినట్లు సీఎం వివరించారు. వర్చువల్ క్యూ రిజిస్ట్రేషన్ ద్వారా యాత్రికుల వివరాలు డిజిటల్ డాక్యుమెంట్‌గా అందుబాటులో ఉంటాయని, ఇది భద్రతను నిర్ధారించడానికి, తీర్థయాత్ర సమయంలో ప్రమాదాలు లేదా తప్పిపోయిన సంఘటనలు సంభవించినప్పుడు వ్యక్తులను గుర్తించడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు.

# 100 అడుగులు వెనక్కు వెళ్లిన సముద్రం.. ఎక్కడంటే..?



అమరావతి : దసరా సెలవులు కావడంతో.. సముద్ర తీరంలో సేద తీరేందుకు వెళ్లారు పర్యాటకులు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కేరింతలు కొడుతూ సాగరంలో ఆడుకుంటున్నారు. కెరటాలు చేసే చప్పుళ్లతో మైమరిచిపోతున్నారు. అంతలో ఒక్కసారిగా అలజడి. తీరంలో ఉవ్వెత్తున ఎగిసిపడే అలలు ఉన్నట్టుండి వెనక్కి వెళ్లాయి. సముద్రం వెనక్కు వెళ్లిపోవడంతో పర్యాటకులు ఒక్కసారిగా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అంతలోనే ఆందోళన చెందారు. సునామీ మిగిల్చిన ఆనవాళ్లు.. ఒక్కసారిగా మదిలో మెదిలాయి. మళ్లీ ఉపద్రవం ఏదైనా వస్తుందన్న భయంతో పరుగులు తీశారు. ఈ దృశ్యాలు తమిళనాడులోని తిరుచందూర్ ప్రాంతంలో చోటుచేసుకున్నాయి. 100 మీటర్ల మేర సముద్రం వెనక్కు వెళ్లింది. దీంతో ఇసుకతో బీచ్ నిండిపోయింది. పచ్చిక బయళ్లు బయటపడ్డాయి.తిరుచందూర్ తమిళనాడులోని తూత్తుకుడి జిల్లాలో ఉంది. ఇక్కడ చరిత్రల నాటి ఆరుల్మిగు సుబ్రమణ్యా స్వామి టెంపుల్ ఉంది. దీని ఆనుకుని సముద్రం తీరం ఉంది. దసరా సెలవులు కావడంతో యాత్రికులు, పర్యాటకులు, స్థానికులు పెద్ద యెత్తున మురుగన్ దర్శనంతో పాటు సముద్రాన్ని తిలకించేందుకు వచ్చారు. అయితే అంతలోనే సముద్రం 100 మీటర్ల మేర వెనక్కు వెళ్లింది. దీంతో ఆశ్చర్యంతో చూసిన స్థానికులు ఏం జరుగుతుందోనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ ఇన్ని అడుగులు లోనికీ వెళ్లలేదని చర్చించుకుంటున్నారు. సాధారణంగా పౌర్ణమి, అమావాస్య రోజుల్లో ఇలా కెరటాలు వెనక్కు వెళ్లడం తెలుసునని,కానీ ఈ సమయంలో ఇలా జరగడం ఏంటని భయపడుతున్నారు. నీళు వెనక్కు వెళ్లడంతో రాళ్ల గుట్టలతో, పచ్చిక బయళ్లతో మరింత ఆహ్లాదంగా కనిపిస్తుంది బీచ్. దీంతో భారీ ఎత్తున చూసేందుకు వస్తున్నారు. అయితే ఇది వాతావరణ ప్రభావమే అంటున్నారు నిపుణులు.ఇక తమిళనాడులో భారీ వానలు దంచికొడుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం చెన్నై మీదుగా ప్రయాణిస్తోంది. చెన్నైతో సహా తిరవళ్లూరు, కాంచీపురం,చెంగల్ పట్టుతో సహా పలు జిల్లాల్లో ఆకాశానికి చిల్లులు పడినట్లుగా వర్షం కురుస్తూనే ఉంది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ప్రధాన రహదారుల్లో నదులు నీట మునిగాయి. ఇంకా తమిళనాడును వర్షాలు ముంచెత్తనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో చెన్నై నగర వాసుల్లో ఆందోళన నెలకొంది. చిన్నపాటి వానకే చెన్నై మహా నగరం నీట మునిగిపోతుంది. ఇప్పుడు ఎడతెరిపి లేకుండా వానలు పడుతుండటంతో మళ్లీ గతం నాటి పరిస్థితులు ఎదురౌతాయా అన్న టెన్షన్ నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సహాయక చర్యలకు ఉపక్రమించింది. పలు జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. ఐటి ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ఇవ్వాలని సూచించింది. చేపల వేటకు వెళ్లొద్దని తెలిపింది. ప్రస్తుతం తమిళనాడు వ్యాప్తంగా ఇలాంటి వాతావరణం ఉన్న నేపథ్యంలోనే సముద్రం వెనక్కు వెళ్లినట్లు భావిస్తున్నారు పర్యావరణ వేత్తలు.

# పట్టాల పైకి మరో వందేభారత్ ఎక్స్‌ప్రెస్.. ఆ రూట్‌లో స్పెషల్ ట్రైన్‌గా సేవలు



అమరావతి : కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారు ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్లకు ప్యాసింజర్ల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఇప్పటికే దాదాపు 50 వందేభారత్ ట్రైన్లు ఆయా రూట్లలో నడుస్తున్నాయి.ప్రస్తుతం సెమీ కార్ చైర్ కోచ్‌లతో కూడిన వందేభారత్ రైళ్లు సేవలు అందిస్తుండగా త్వరలోనే స్లీపర్ కోచ్‌లతో కూడా ట్రైన్ రానుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ దూరం ప్రయాణం చేయడంతో పాటు అత్యాధునిక సౌకర్యాలు ట్రావెలర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాయి. వీటికి క్రమంగా డిమాండ్ పెరగడంతో రైల్వే శాఖ మరిన్ని సర్వీసులను తీసుకొస్తోంది. తాజాగా మరొక రూట్‌లో కూడా స్పెషల్ వందేభారత్ రైలును నడపనుంది.దీపావళి, ఛత్ పూజ నేపథ్యంలో ఉత్తరాదిన ట్రైన్ బుకింగ్స్‌కి భారీ డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా, బిహార్‌లోని పాట్నా నుంచి ఢిల్లీ రూట్‌లో మిగతా రైళ్లన్నీ నిండిపోయాయి. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ అదనపు సర్వీసులను ఏర్పాటు చేస్తోంది. అయితే, గతంలో ఎన్నడూ లేని విధంగా, మొదటిసారి వందేభారత్ రైలును స్పెషల్ సర్వీసు కింద నడపాలని ఇండియన్ రైల్వేస్ నిర్ణయించింది. ప్యాసింజర్ల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ ట్రైన్‌ను కేటాయించింది. దీనికి సంబంధించిన షెడ్యూలు, టికెట్ ధరలను సైతం వెల్లడించింది.ఈ స్పెషల్ వందే భారత్ ట్రైన్ ప్రత్యేక తేదీల్లో సేవలందిస్తుందని రైల్వే శాఖ తెలిపింది. ప్రయాణికుల నుంచి వస్తున్న వినతుల మేరకు అక్టోబర్ 30 నుంచి ఢిల్లీ- పాట్నా మధ్య వందేభారత్ ట్రైన్ సేవలు ప్రారంభం కానున్నాయి. నవంబర్ 1, 3, 6వ తేదీల్లో ఢిల్లీ నుంచి పాట్నాకుబీ అక్టోబర్ 31, నవంబర్ 2, 4, 7వ తేదీల్లో పాట్నా నుంచి ఢిల్లీ మధ్య రైలు నడుస్తుంది.

**స్టాపులు, టికెట్ ధర**

పాట్నా నుంచి ఢిల్లీ మధ్య దాదాపు వెయ్యికి పైగా కిలోమీటర్ల దూరాన్ని కేవలం 11.5 గంటల్లోనే వందేభారత్ ట్రైన్ కవర్ చేయనుంది. ఈ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ అర్రా, బక్సార్, డీడీయూ, ప్రయాగ్‌రాజ్, కాన్పూర్ వంటి ముఖ్యమైన ప్రాంతాల్లో ఆగుతుంది. ఆయా తేదీల్లో ఢిల్లీ నుంచి ఉదయం 8.25 గంటలకు బయలుదేరి కాన్పూర్, ప్రయాగ్‌రాజ్, బక్సార్ మీదుగా అర్రా జంక్షన్‌కు 7.10 %ాపీ% వరకు చేరుకుని పాట్నాకు రాత్రి 8 గంటలకు ఆగుతుంది. ఇక, పాట్నా నుంచి ఉదయం 7.30 గంటలకు బయలుదేరి ఢిల్లీకి సాయంత్రం 7 గంటలకు రీచ్ అవుతుంది.టికెట్ ధరల విషయానికొస్తే.. ఏసీ చైర్‌కార్ టికెట్‌కు రూ.2,575 కాగా ఏసీ ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ టికెట్ ధరను రూ.4,655గా రైల్వే శాఖ నిర్ణయించింది. ప్యాసింజర్లు టీ, బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్ కాంప్లిమెంటరీగా పొందవచ్చు.

**ట్రయల్ బేసిస్ కింద..**

పాట్నా- ఢిల్లీ రూట్‌లో వందేభారత్ ట్రైన్ సర్వీసు లేదు. దీంతో కొన్ని రోజుల పాటు నడిపే ఈ స్పెషల్ ట్రైన్‌ను ట్రయల్ బేసిస్ కింద పరీక్షించనున్నారు. ఆ తర్వాత పూర్తి స్థాయి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నడపనున్నారు. అయితే, ఇందులో ప్రస్తుతానికి సెమీ కార్ చైర్ సీటింగ్ వ్యవస్థే ఉందన్న విషయం ప్రయాణికులు గుర్తుపెట్టుకోవాలి.

# సముద్రంలో కొట్టుకుపోయి.. 67 రోజులకు ప్రాణాలతో బయటపడి..!

న్యూఢిల్లీ : తిమింగలాల వీక్షణ కోసం సరదాగా సముద్రంలో షికారుకు వెళ్లిన ఓ వ్యక్తికి భయానక పరిస్థితి ఎదురైంది. భీకర అలల ధాటికి అతడి చిన్నపాటి పడవ దారి తప్పి కొట్టుకుపోగా. ఏకంగా 67 రోజులు బిక్కుబిక్కుమంటూ అలాగే గడిపాడు. తన వెంటే వచ్చిన ఇద్దరు సమీప బంధువులు మృతి చెందినా.. బరువులో సగానికి తగ్గినా.. చివరకు మృత్యుంజయుడిగా నిలిచాడు. ఓ చేపల బోటు సాయంతో ప్రాణాలతో బయటపడ్డాడు. అసలేం జరిగిందం టే.రష్యాకు చెందిన మెకాయిల్ పిచుగిన్ ఒఖోత్స్క్ సముద్రంలో తిమింగలాలను చూసేందుకు ఆగస్టులో చిన్న పడవలో బయలుదేరా డు. తనతో పాటు సోదరుడు, సమీప బంధువును వెంట తీసుకెళ్లాడు. 20 లీటర్ల నీరు, ఆహార పదార్థాలు తీసుకెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో బలమైన అలల ధాటికి వారు ప్రయాణిస్తున్న పడవ కొట్టుకుపోయింది. పడవ ఇంజిన్ ఫెయిల్ అయింది. అలా సము ద్రంలో కనిపించకుండా పోయారు. వారి ఆచూకీ కోసం అధికారులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.అయితే.. 67 రోజుల తర్వాత కమ్‌చట్కా ద్వీపం వైపుగా వెళుతున్న ఓ చేపల పడవకు పిచుగిన్ ఉన్న బోటు కనిపించింది. వెంటనే అక్కడి వెళ్లి చూడగా.. భయానక దృశ్యాలు కనిపించాయి. పిచుగిన్ బరువు కోల్పోయి ఉన్నాడు. అతడితో పాటు వెళ్లిన మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అతడు సరిగా మాట్లాడలేకపోయినట్లు అధికారులు మీడియాకు తెలిపారు. అత్యంత శీతలంగా, బలమైన గాలులు వీచే పరిస్థితులను తట్టుకుని అతడు ప్రాణాలతో ఉండటం దైవమహత్తేనని మత్స్యకారులు పేర్కొన్నారు.

# ఏబీ వెంకటేశ్వరరావుపై చంద్రబాబు కీలక నిర్ణయం..!

అమరావతి :రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు కూటమి ప్రభుత్వం బిగ్ రిలీఫ్ ఇచ్చింది. జగన్ ప్రభుత్వం నమోదు చేసిన రెండు కేసుల నుంచి విముక్తి కలిగింది.వైసీపీ హాయంలో ఏబీ కేసులు .. సస్పెన్షన్ ఎదుర్కొన్నారు. పదవీ విరమణ రోజున పోస్టింగ్.. .అదే రోజున రిటైర్మెంట్ జరిగింది. ఇక, ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ఏబీ పైన నమోదైన రెండు కేసులను మూసివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరో కేసు పైనా చంద్రబాబు నిర్ణయం కోసం సిద్దంగా ఉంది.మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వేంకటేశ్వర రావు పైన ఉన్న రెండు కేసులను ప్రభుత్వం ఉప సంహరించుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2014–19 కాలంలో నిఘా చీఫ్ గా నాటి చంద్రబాబు ప్రభుత్వంలో ఏబీ వేంకటేశ్వర రావు పని చేసారు. ఆ సమయంలో నిఘా పరికరాల కొనుగోళ్లలో అవినీతి జరిగిందంటూ జగన్ ప్రభుత్వం కేసు నమోదు చేసింది. ఏబీవీని సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలంటూ కేంద్రానికి ప్రతిపాదించింది. 2019 నుంచి ఐదేళ్ల పాటు ఏబీవీ సస్పెన్షన్లు, కేసులు, క్రమశిక్షణ చర్యలు ఎదుర్కొన్నారు.కాగా, ఏబీ వెంకటేశ్వర రావు సరిగ్గా పదవీ విరమణకు ఒక్కరోజు ముందు నాటి ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. క్యాట్ ఆదేశాల మేరకు ఈ ఏడాది మే 30న ప్రింటింగ్ అండ్ స్టేషనరీ డీజీగా బాధ్యతలు స్వీకరించి ఆ మరుసటి రోజు 31న రిటైరయ్యారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తన పైన తప్పుడు కేసులు నమోదు చేసారని..వాటిని పరిశీలించి ఉప సంహరించుకోవాలని ఏబీవీ కోరారు. అప్పట్లో కమిషనర్ ఆఫ్ ఎంక్వైరీస్ ఆర్‌పీ సిసోడియా ముందు హాజరైన ఏబీవీ... తనను కుట్రపూరితంగా ఇరికించేందుకు ఎవరెవరు ఫోర్జరీ పత్రాలు సృష్టించారో వివరించారు. ఆలిండియా సర్వీస్ నిబంధనలు అతిక్రమించలేదని స్పష్టం చేశారు.ఏబీవీకి గత వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన రెండు చార్జి మెమోలను ప్రస్తుత ప్రభుత్వం ఉపసంహరించుకుంది. సర్వీసు నిబంధనల ప్రకారం గత ప్రభుత్వం విచారణ అధికారిని నియమించకుండా కాలయాపన చేసింది. వాటిని జారీచేసి ఏడాది పూర్తికావడంతో ఆ ఉత్వర్వులు నిరర్ధకంగా మారుతాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో చార్జిమెమోలను ఉపసంహరించు కోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో విచారణ అధికారి ముందు ఏబీవీ ఇచ్చిన వివరణ తో నాటి ప్రభుత్వం సంతృప్తి చెందలేదు. ఫలితంగా క్రమ శిక్షణా చర్యలకు సిద్ధమైంది. ఇక, ఇప్పుడు ప్రభుత్వం ఏబీవీకి ఆ కేసుల నుంచి విముక్తి కలిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

# నీట మునిగిన మాన్యత టెక్ పార్క్: వాటర్ ఫాల్స్- విరిగిపడ్డ మట్టిపెళ్లలు



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. వాయుగుండంగా మారింది. తీరం వైపు తరుముకొస్తోంది. వచ్చే 24 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతుందని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది.తమిళనాడు ఉత్తరం- ఏపీ దక్షిణ ప్రాంతంలో తీరాన్ని దాటుతుందని తెలిపింది.ప్రస్తుతం ఈ వాయుగుండం నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. క్రమంగా ఇది వాయవ్య దిశగా కదులుతోంది. ఆ సమయంలో దీని వేగం గంటకు 10 కిలో మీటర్లు. ఈ తెల్లవారు జాము నాటికి చెన్నైకి 440, పుదుచ్చేరికి 460, నెల్లూరుకు 530 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. గురువారం తెల్లవారు జామున పుదుచ్చేరి–నెల్లూరు మధ్య తీరం దాటే అవకాశం ఉంది.దీని ప్రభావంతో బెంగళూరులో వర్షాలు దంచికొడుతున్నాయి. రెండు రోజులుగా కుండపోత వర్షం కురుస్తోంది. దీని దెబ్బకు పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై వర్షపునీరు పోటెత్తింది. వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. బలమైన ఈదురుగాలులకు అనేక చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి.ఈ ఉదయం 8 గంటల వరకు చౌడేశ్వరిలో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఇక్కడ 89.50 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. హెచ్‌ఏఎల్ ఎయిర్‌పోర్ట్- 88, విద్యారణ్యపుర- 80.50, జక్కూరు- 75.50, జక్కూరు–2- 73, రాజమహల్ గుట్టహళ్లి- 68.50, హొరమావు–2 67.50, దొడ్డనెక్కుండి- 67, పులకేశినగర- 62.50 మిల్లీమీటర్ల మేర వర్షపాతం నమోదైట్కంది.ఈ వర్షాల దెబ్బ ఏ స్థాయిలో ఉందంటే- దేశంలో అతిపెద్ద ఐటీ హబ్ అయిన మాన్యత టెక్ పార్క్ నీట మునిగింది. 300 ఎకరాల్లో విస్తరించిన టెక్ పార్క్ ఇది. దాదాపుగా అన్ని ఐటీ కంపెనీల కార్యాలయాలు ఇక్కడ తమ కార్యకలాపాలను కొనసాగిస్తోన్నాయి. ఆయా సంస్థల్లో వేలాదిమంది ఉద్యోగులు పని చేస్తుంటారు.అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన హెబ్బాళ- కృష్ణరాజపురం రూట్‌లో ఉంటుందీ పార్క్. అలాంటి టెక్ పార్క్ మూత పడింది. వర్షపు నీరు పోటెత్తడం వల్ల ఐటీ కార్యాలయాలన్నీ కూడా తెరచుకోలేదు. మాన్యత టెక్ పార్క్‌లో నిర్మాణంలో ఉన్న కొన్ని భారీ భవనాల్లో వరద నీరు చొచ్చుకొచ్చింది. అక్కడి నిర్మాణ సామాగ్రి, వాటిని తరలించే వాహనాలు నీట మునిగాయి.దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటర్ ఫాల్స్‌లాగా అక్కడి నుంచి నీళ్లు కిందికి దూకడం ఈ వీడియోల్లో చూడొచ్చు. ఇదే ఐటీ పార్క్‌లో భవనాల నిర్మాణం కోసం తవ్విన పునాదుల్లో వరద నీరు నిల్వ ఉండటంతో చిన్న సైజు చెరువును తలపిస్తోందా ప్రదేశం.అక్కడ మట్టి పెళ్లలు విరిగిపడటం ఈ వీడియోల్లో రికార్డయింది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తమ ఉద్యోగులందరికీ వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాన్ని ఇచ్చాయి ఆయా కార్యాలయాన్నీ. మాన్యత టెక్ పార్క్ కాస్త, మాన్యత టెక్ వాటర్ ఫాల్స్‌గా మారిందంటూ కామెంట్స్ పెడుతున్నారు నెటిజన్లు.

# తిరుమల శ్రీవారి భక్తులకు హై అలర్ట్, ఘాట్ రోడ్డులో ఇలా !



అమరావతి : కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువు తీరిన తిరుమలకు వేలాది మంది భక్తులు వెళ్తున్నారు. భారీ వర్షాల కారణంగా తిరుమలలో శ్రీవారి భక్తులు చిన్న చిన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విపరీతంగా కురిసిన భారీ వర్షాలతో తిరుమల ఘాట్ రోడ్ లో కొండ చర్యలు విరిగిపడ్డాయి. తిరుమల కొండల మీద ఉన్న బండరాళ్లు ఘాట్ రోడ్డు మీద వచ్చి పడ్డాయి. ఈ సందర్భంలో శ్రీవారి భక్తులు చిన్నచిన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సందర్భంగా సొంత వాహనాల్లో తిరుమల వెళ్లి వస్తున్న భక్తులు ఇబ్బంది పడ్డారు. ఈ సమాచారం తెలుసుకున్న టీటీడీ అధికారులు, అటవీశాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని జేసీబీలతో రోడ్డు మీద పడిన కొండచరియలు, బండరాళ్లను పక్కకు తొలగించారు. భారీ వర్షాల కారణంగా తిరుమలకు వెళ్లి వస్తున్న భక్తులు వారి సొంత వాహనాలను జాగ్రత్తగా నడపాలని టీటీడీ అధికారులు మనవి చేస్తున్నారు.భారీ వర్షాల దెబ్బతో తిరుమలలో శ్రీవారి భక్తులు చిన్న చిన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్వామివారి దర్శనం చేసుకొని బయటకు వచ్చిన తర్వాత గుడి బయట నిలబడటానికి వీలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీవారి ఆలయం ముందు నిలబడి భక్తులు ఫోటోలు తీసుకోవడానికి కూడా వీలులేకుండా పోయింది. భారీ వర్షాల కారణంగా శ్రీవారి దర్శనం అయిన తర్వాత చాలామంది భక్తులు శ్రీవారి లడ్డు కౌంటర్, రాంభగీచ కొరకు పరుగు తీశారు.దసరా సెలవులు పూర్తి కావడంతో ఆ తరువాత కూడా కొన్ని రోజులు సెలవు పెట్టుకున్న కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. తిరుమలలో శ్రీవారి దర్శనం చేసుకోవడానికి భక్తులు క్యూలైన్లలో వేచి చూస్తున్నారు. సర్వదర్శనం టోకెన్లు లేని శ్రీవారి భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి సుమారు 18 గంటలు పడుతోంది. మంగళవారం శ్రీవారిని 73,891 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. 24,423 మంది శ్రీవారి భక్తులు తలనీలాలు సమర్పించుకుని స్వామివారికి మొక్కలు తీర్చుకున్నారు. మంగళవారం శ్రీవారి హుండీ ఆదాయం రూ 3.53 కోట్లు వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు.

# సజ్జల ఉక్కిరి బిక్కిరి - తాడేపల్లిలో కీలక పరిణామం..!



అమరావతి : వైసీపీ ముఖ్య నేత సజ్జల చిక్కుల్లో పడ్డారు. వైసీపీ హయాంలో జగన్ తరవాత కీలక అంశాల్లో అన్నీ తానై వ్యవహరించిన సజ్జలను ఇప్పుడు కేసులు చుట్టు ముడుతున్నాయి. ఇప్పటికే కీలక కేసుల్లో సజ్జల ప్రమేయం పైన ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేసారు. కాగా, తాజాగా మరో కేసులో గురువారం విచారణకు రావలంటూ మంగళగిరి పోలీసులు నోటీసులు ఇచ్చారు.తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం పై దాడి కేసులో సజ్జల రామకృష్ణారెడ్డికి మంగళగిరి రూరల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో రేపు విచారణకు రావాలని సూచించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల లోపు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసులో పలువురిని పోలీసులు విచారణ చేసారు. ఈ దాడి వెనుక వైసీపీ ముఖ్య నేతల ప్రమేయం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో, వైసీపీ నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లి తదుపరి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు పొందారు.అయితే, ఈ కేసులో విచారణ మాత్రం కొనసాగుతోంది. అందులో భాగంగా ఈ కేసులో ప్రత్యక్షంగా పాల్గొన్న వైసీపీ యువజన నేత చైతన్య తాజాగా లొంగిపోయారు. అదే విధంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి సైతం పోలీసుల విచారణకు హాజరయ్యారు. కాగా, ఇప్పుడు సజ్జలకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఇప్పటికే సజ్జలపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. తాజాగా ఢిల్లీ ఏయిర్ పోర్టులో సజ్జలకు లుకౌట్ నోటీసుల అంశం పైన వివాదం చోటు చేసుకుంది.విదేశాల నుంచి తిరిగి వస్తున్న సజ్జలను మంగళవారం ఢిల్లీ ఎయిర్ పోర్టు పోలీసులు అడ్డుకోవడంతో తొలిసారి ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

# ఏపీలో ప్రభుత్వం మారినా 'కడప'ను కరుణించిన నరేంద్రమోడీ

అమరావతి :భారతీయ రైల్వే కాలానికి అనుగుణంగా మారుతూ ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలను సమకూరుస్తోంది. అందుకనుగుణంగా అధునాతన సాంకేతికను ఉపయోగిస్తోంది. దేశవ్యాప్తంగా 13,600 రైళ్లు నడుస్తూ ప్రతిరోజు రెండుకోట్ల మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి.ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే మార్గాల్లో ప్రత్యేక రైళ్లను నడుపుతూ రద్దీని నివారిస్తోంది. తాజాగా కడప మీదుగా రాకపోకలు సాగించే కాచిగూడ–మురుడేశ్వర్ వారాంతపు రైళ్లను పొడిగించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం నడుస్తున్న రైళ్లను మురుడేశ్వర్ వరకు పొడిగించారు.కాచిగూడ–మంగళూరు (12789) , మంగుళూరు–కాచిగూడ (12790) రైళ్లను మురుడేశ్వర్ వరకు పొడిగించారు. కాచిగూడలో ప్రతి మంగళవారం, శుక్రవారం ఉదయం 6.05 గంటలకు బయలుదేరే 12789 రైలు తర్వాతరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు మురుడేశ్వర్ కు చేరుకుంటుంది. జడ్చర్ల, మహబూబ్ నగర్, కర్నూలు, కడప, రేణిగుంట, కాట్పాడి, జోలార్ పేట, సేలం, కోయంబత్తూరుమీదుగా ప్రయాణిస్తుంది. అలాగే మురుడేశ్వర్ లో ప్రతి బుధవారం, శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి తర్వాతరోజు రాత్రి 11.40 గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది.ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. మురుడేశ్వర్ ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో ప్రయాణికుల నుంచి వస్తున్న విన్నపాల మేరకే అక్కడి వరకు మంగళూరు వెళ్లే రైళ్లను పొడిగించినట్లు తెలిపారు. భక్తుల రద్దీని బట్టి, రైల్వేకు సమకూరే ఆదాయాన్ని బట్టి భవిష్యత్తులో వీటిని ప్రతిరోజు నడపడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. కడప మీదుగా తమిళనాడువైపు, కేరళవైపు, కర్ణాటకవైపు, తెలంగాణవైపు పలు రైళ్లు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో వీటిసంఖ్యను పెంచడానికి ప్రయత్నిస్తామని కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్ స్పెక్టర్ తెలిపారు.

# చంద్రబాబుకు అందిన ఆహ్వానం: సౌత్ నుంచి ఒక్కరే



అమరావతి : కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేశారు.ఆయనతో పాటు మంత్రివర్గ సహచరులు ప్రమాణం చేశారు. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.జమ్మూ కాశ్మీర్‌తో పాటు అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొన్న హర్యానాలో గురువారం కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఉదయం 11 గంటలకు పంచ్‌కులా దసరా గ్రౌండ్స్ సెక్టార్ 5లో ఈ కార్యక్రమం ఏర్పాటుకానుంది.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారాన్ని నిలబెట్టుకుందిక్కడ. 90 నియోజకవర్గాలు ఉన్న హర్యానా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి అవసరమైన సంఖ్యాబలాన్ని సొంతంగా సాధించింది. 48 స్థానాలతో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. ఈ ఎన్నికల్లో 35 నియోజకవర్గాలకే పరిమితమైంది కాంగ్రెస్.నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారోత్సవానికి బీజేపీకి చెందిన ముఖ్యమంత్రులందరూ హాజరు కానున్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, మోహన్ యాదవ్, భజన్‌లాల్ శర్మ, విష్ణుదేవ్ సాయ్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, మనోహర్ లాల్ ఖట్టర్, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మల సీతారామన్.. వంటి పలువురు కేంద్రమంత్రులు సైనీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కానున్నారు. ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉంటోన్న తెలుగుదేశం పార్టీ, జనతాదళ్ (యునైటెడ్) అధినేతలు, ఏపీ, బిహార్ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్‌కూ ఆహ్వానాలు అందాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో సైని ప్రమాణ స్వీకారోత్సవానికి చంద్రబాబు వెళ్తారని చెబుతున్నారు. మోదీ, అమిత్ షా, ఇతర కేంద్ర మంత్రులనూ కలుస్తారని తెలుస్తోంది.

# మంత్రి కొండా సురేఖపై ఎమ్మెల్యేల ఫిర్యాదు..!



హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖ వ్యవహారశైలి కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారింది. కొద్ది రోజుల క్రితం కేటీఆర్ ను విమర్శించే క్రమంలో అక్కినేని నాగ చైతన్య, సమంతపై మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.దీంతో ఆమె వ్యాఖ్యలను టాలీవుడ్ ప్రముఖులు తీవ్రంగా ఖండించారు. దీంతో ఆమె వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. సమంతకు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. అయినప్పటికీ అక్కినేని నాగార్జున ఈ విషయంలో వెనక్కు తగ్గలేదు. కొండా సురేఖపై పరువు నష్టం దావా కేసు వేశారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది.ఇది ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా సురేఖ వ్యవహారశైలి సొంత ఎమ్మెల్యేలకు ఇబ్బందిగా మారింది. బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు మంత్రిపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీకి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. తమను కొండా సురేఖ వర్గీయులు ఇబ్బంది పెడుతున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే కార్యకర్తల అత్యుత్సాహం వల్లే పరకాల విషయం ఇష్యూ అయిందని.. అందరితో మాట్లాడి సమస్యలు లేకుండా చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.దసరా సందర్భంగా పరకాలలో మంత్రి కొండా సురేఖ వర్గీయులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీల్లో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఫొటో లేదు. దీంతో ప్రకాశ్ రెడ్డి మద్దతు దారులు ఫ్లెక్సీలను చించేశారు. దీంతో మంత్రి వర్గీయులు, ప్రకాశ్ రెడ్డి వర్గీయుల మధ్య గొడవ జరిగింది. దీంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న కొండా సురేఖ పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. సీఐ సీట్లో కూర్చుని తన మనుషులనే అరెస్ట్ చేస్తావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ మారింది.దీంతో పార్టీ పెద్దలు కొండా సురేఖను హెచ్చరించినట్లు తెలుస్తోంది. జాగ్రత్తగా ఉండాలని.. అనవసర రాద్ధాంతం చేయవద్దని కోరినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ మొదటి నుంచి ఫైర్ బ్రాండ్ లీడర్ గా ఉన్నారు. ఆమె ఎక్కడా తగ్గకుండా మాట్లాడుతుంటారు. ఎదురుటి వారు ఎంతవారైనా ఎందురించి మాట్లాడే ధైర్యం ఉంది. అయితే ఇప్పుడు ఈ వ్యవహారశైలి ఆమెను వివాదాల్లోకి నెట్టుతోంది.

# బీజేపీ ముందున్న సవాళ్లు ఏంటి..అక్కడ కమలం వికసిస్తుందా..?



న్యూఢిల్లీ : జార్ఖండ్‌లో ఎన్నికల హీట్ పెరిగింది. తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవాలని హేమంత్ సోరెన్ పార్టీ జేఎంఎం భావిస్తుండగా... హేమంత్ సోరెన్ ప్రభుత్వంపై ఉన్న ప్రజావ్యతిరేకతను క్యాష్ చేసుకుని అధికారం చేపట్టాలని బీజేపీ భావిస్తోంది.అమితమైన సహజవనరులు కల్గిన రాష్ట్రంగా పేరుగాంచిన జార్ఖండ్ వైపు దేశం మొత్తం చూస్తోంది. అయితే అధికారంలోకి రావాలని చూస్తోన్న బీజేపీ ముందు ఎలాంటి సవాళ్లున్నాయి..? జార్ఖండ్ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న హేమంత్ సోరెన్ ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత ఉన్న మాట వాస్తవమే. అయితే దీన్నే క్యాష్ చేసుకుని పావులు కదుపుతోంది కమలం పార్టీ. హేమంత్ సోరేన్ కుటుంబంలో విబేధాలు, పార్టీలో తిరుగుబాటు, భూ కుంభకోణం ఆరోపణలు ఎదుర్కొంటున్నారు హేమంత్ సోరెన్. ఇవే అంశాలు హేమంత్ సోరెన్ గెలుపునకు మార్గం కష్టతరం చేస్తోందనే వాదన వినిపిస్తోంది. బీజేపీ భావన కూడా ఇదేలా ఉంది. అయితే లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో బీజేపీ పునరాలోచనలో పడింది.

**గిరిజన ప్రాబల్యం..**

2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి చావు తప్పి కన్నులొట్టబోయింది. జార్ఖండ్‌లోని 14 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. గిరిజనులు ప్రాబల్యం ఎక్కువగా ఉండే లోక్‌సభ స్థానాల్లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది.ఖుంతీ,లోహర్‌దగా, చైబాసా, రాజ్‌మహల్, దుమ్కా స్థానాల్లో గిరిజన ప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది.ఇక్కడ బీజేపీ ఘోరపరాజయాన్ని మూటగట్టుకుంది.ఈ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు లక్ష నుంచి లక్షన్నర ఓట్ల తేడాతో ఓడిపోయారు. దివంగత బీజేపీ నేత దుర్గా సోరెన్ భార్య సీతా సోరెన్ కూడా పోటీ చేసిన దుమ్కా లోక్‌సభ స్థానంలో విజయం సాధించలేకపోయారు.జేఎంఎం అభ్యర్థి నళిన్ సోరెన్ చేతిలో ఓటమిపాలయ్యారు.

**హేమంత్ సోరెన్ పై సానుభూతి..**

ఈ ఏడాది జనవరిలో హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ అరెస్టును గిరిజనుల ఆత్మగౌరవంతో ముడిపెట్టింది జేఎంఎం పార్టీ.దీంతో గిరిజనుల్లో హేమంత్ సోరెన్ పట్ల సానుభూతి పెరిగింది. ఇదే సానుభూతి ఎన్నికల్లో జేఎంఎంకు కలిసొచ్చింది. దీంతో గిరిజన ప్రాబల్యం ఉన్న లోక్‌సభ స్థానాల్లో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ఇమేజ్ వర్కౌట్ అయ్యింది. మోదీ ప్రజాదరణ ఇప్పటికీ కాదనలేము.లోక్‌సభ ఎన్నికల సమయంలో జార?ండ్ బీజేపీ పనితీరు బలహీనంగా ఉన్నప్పటికీ అక్కడ మోదీ ఇమేజ్ కలిసిరావడంతో గట్టునపడింది బీజేపీ. కానీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఇక్కడ మోదీ ఇమేజ్ ఎంతవరకు కలిసొస్తుందనేది ప్రధాన ప్రశ్నగా మారింది.ఇక అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం నుంచి హేమంత్ సోరెన్ ఎలాగు ఉన్నారు.ఆయన అరెస్టు అక్రమంగా జరిగిందని బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పాలని ప్రజలను కోరే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎలాగైతే సానుభూతి లభించిందో ఇప్పుడు అదే అస్త్రాన్ని ప్రయోగించేందుకు హేమంత్ సోరెన్ రెడీ అవుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో గిరిజనుల ప్రాబల్యం ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్లలో కచ్చితంగా బీజేపీకి చుక్కెదురయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

**గెలుపు గుర్రాలకే టికెట్..**

బీజేపీ ఈ పెను సవాళ్లను దాటుకునేందుకు ప్రయత్నిస్తోంది.

# Omar Abdullah To Take Oath Today With 8 Ministers



Jammu and Kashmir is set to witness a historic political transition on Wednesday with the oath-taking ceremony of Omar Abdullah - the leader of the newly elected National Conference-Congress alliance in the union territory.Along with Abdullah, eight ministers will also be sworn in by the J&K Lieutenant Governor Manoj Sinha on October 15 at Sher-e-Kashmir International Convention Centre in Srinagar.While former Chief Minister of Uttar Pradesh and Samajwadi party chief Akhilesh Yadav reached Srinagar on Tuesday, many leaders are expected to join the swearing-in ceremony of Chief Minister-designate Omar Abdullah.Congress leaders Rahul Gandhi, and Priyanka Gandhi along with party chief Mallikarjun Kharge are among the confirmed guests in the list of over 50 high-profile invitees at the event. Former Delhi Chief Minister Arvind Kejriwal, NCP-SCP leader Supriya Sule, DMK's Kanimojhi, Chief Minister of West Bengal Mamata Banerjee, Shiv Sena (UBT) president and former Maharashtra chief minister Uddhav Thackeray, CPI(M) leader Prakash Karat and CPI leader D Raja are among the guests to the historic occasion.

Jammu and Kashmir Oath Ceremony: Time And Place

The swearing-in ceremony will start at 11.30 am on Wednesday at the Sher-e-Kashmir International Convention Center located on the banks of Dal Lake in Srinagar. Lieutenant Governor Manoj Sinha will administer the oath of office and secrecy to Omar Abdullah as Chief Minister, reported Dainik Jagran.For the VIP guests attending the ceremony, arrangements have been made at a heritage hotel situated by the side of Dal Lake. While a five-star hotel on the Karlasangri hill has also been reserved to house some guests, huts at Chashmashahi were also kept for some VIPs.

Security Tightened At Swearing-In Ceremony Venue

The ceremony will take place amid tight security cover in the wake of continued terror attacks in the Kashmir region. The Jammu and Kashmir police along with other security agencies are partaking in the robust security arrangements at the premises."The security has been beefed up especially as a lot of VVIPs will be attending the event. We will ensure the smooth conduct of the event," a security official said.Meanwhile, Inspector General of Police, Kashmir Range, SK Virdi said that tight security arrangements have been placed at the swearing-in ceremony venue."Public vehicular movement will be restricted in some areas around Dal Lake and from Boulevard Road to Foreshore Road till afternoon," the official added.

# Trudeau Government Hints At Sanctions Against India, says 'Everything Is on Table...

New Delhi: Canadian Foreign Minister Melanie Joly has not ruled out the possibility of imposing sanctions against India as the relations between the two countries have hit an all-time low.While addressing the media on Monday, the Canadian foreign minister was asked whether India could face possible sanctions to which Joly said, "Everything is on the table".Tensions between India and Canada escalated after Canadian Prime Minister Justin Trudeau on Monday accused the Indian government of supporting criminal activities targeting Canadian citizens.India expelled six Canadian diplomats and withdrew its High Commissioner along with five other diplomats from Ottawa. Canada, however, claimed that it was the Indian diplomats who were expelled.Prime Minister Trudeau accused Indian government agents of being involved in the killing of Khalistani leader Hardeep Singh Nijjar in June of last year. India has denied any involvement, calling the allegations "absurd" and politically motivated.Canadian Foreign Minister Melanie Joly informed reporters that the evidence gathered by the Royal Canadian Mounted Police (RCMP) prompted the decision to expel the Indian diplomats and urged the Indian government to cooperate in the ongoing investigation for the benefit of both nations.She mentioned that India was requested to waive diplomatic and consular immunity to facilitate the investigation but declined to do so.When asked if Canada is considering sanctions against India, Joly stated that expelling diplomats is one of the strongest measures a country can take under the Vienna Convention."For the rest, we will continue to push India to make sure they cooperate. We Will continue to engage with our five eyes partners. We will also continue to engage with the G7 partners. Everything is on the table," she said."We don't want diplomatic confrontation with India. We have lots of people from India coming to Canada as well. So we know that there are deep people-to-people ties, and want to make sure that these are still possible," Joly said at the press conference alongside Trudeau."We continue to ask that the Indian government support the ongoing investigation in the Nijjar case, as it remains in both our countries' interest to get to the bottom of this," Joly added.

# Uttar Pradesh CM Yogi Adityanath's firm stance leaves rioters on the run in Bahraich; normalcy restored

The Bahraich incident was brought under control within hours, thanks to the strict measures and real-time monitoring by Chief Minister Yogi Adityanath.Acting under CM Yogi's zero-tolerance policy, senior officials were immediately dispatched to ground zero, successfully thwarting a conspiracy aimed at disturbing peace in the city. By Monday, the situation in Bahraich was under control, and normalcy had been restored.Meanwhile, multiple police teams, in coordination with the district administration, are conducting continuous raids to apprehend the miscreants. The affected areas have been divided into zones, with barriers set up to monitor movement. Additionally, UP Police is actively keeping an eye on social media activity. It's worth noting that due to CM Yogi's riot prevention policy, Uttar Pradesh has not witnessed a single riot in the last seven and a half years.Taking cognizance of the Bahraich incident, Chief Minister Yogi Adityanath swiftly dispatched senior officials to ground zero to bring the situation under control. Following CM Yogi's directive, ADG Law and Order Amitabh Yash, Home Secretary Sanjeev Gupta, ADG Zone Gorakhpur, IG Range, DIG, and Divisional Commissioner Devipatan Shashi Bhushan Sushil arrived at the scene and successfully managed the situation.Once the situation was stabilized, efforts to locate and apprehend the miscreants were intensified.Divisional Commissioner



Devipatan Shashi Bhushan Sushil stated that peace and order are being upheld throughout the city. He noted that the areas impacted by the incident have been divided into nine sectors, with activities being monitored closely."Police and district administration officials are deployed in two shifts across all sectors, continuously patrolling the areas and assessing the situation. Additionally, nine barriers have been established in the affected zones to check and question individuals entering and exiting these areas," he informed.Bahraich DM Monica Rani said that local leaders such as Pradhan, Kotedar, Lekhpal, and Secretary have been assigned to strengthen communication with residents in the affected areas. They are actively engaging with villagers, gathering information about their concerns and the incident.She also mentioned that a control room has been established to assist residents, providing relief kits to families impacted by the incident. Additionally, a revenue team is conducting a survey to assess the damage, ensuring that the administration provides all possible support. Cleaning efforts are also underway in the affected areas.ADG Law and Order Amitabh Yash stated that efforts are underway to apprehend the miscreants involved in the incident. He revealed that an additional intelligence team had been deployed to investigate the backgrounds of the suspects. Concurrently, information about the miscreants' past cases is being collected, along with an assessment of their previous track records.Forces are being continuously deployed throughout the affected areas and the entire city. Furthermore, some suspects are under surveillance by a special team. The ADG also mentioned that additional senior officers are conducting sector-wise patrols in Bahraich.Bahraich SP Vrinda Shukla reported that 52 miscreants have been jailed so far, with 26 individuals apprehended on both Monday and Tuesday. She noted that senior officials are actively involved in continuous patrolling of sensitive areas. Additionally, two more FIRs have been registered in connection with the case, and police teams are conducting raids based on video footage to capture the miscreants.The SP emphasized that peace and order are being maintained throughout the city, with normal activities resuming as usual. She added that anti-social elements are being monitored via social media to ensure stability and security.

# US, UK, and other Five Eyes partners give Canada the cold shoulder after Trudeau's latest claims on Nijjar murder

UK PM Keir Starmer and Canadian Prime Minister Justin Trudeau "discussed the need to ensure the safety and security of their citizens and the importance of upholding and respecting the rule of law".This was the official statement from the Canadian PM's office on Monday, the day on which Canada expelled six Indian diplomats for their alleged role in the murder of Khalistani separatist leader Hardeep Singh Nijjar.

**Trudeau Starmer phone call**

Trudeau spoke to his British counterpart, Starmer, in the wake of his country's diplomatic tussle with India and, according to the PM's office, discussed recent developments related to a targeted campaign against Canadian citizens by agents linked to the government of India.However, the UK has not yet publicly commented on the latest developments in the probe into the murder of the Khalistani separatist.

**Five Eyes response to latest Canadian allegations**

It is not just the UK; Canada's other partners in the Five Eyes alliance-the US, Australia, and New Zealand-have also taken similar positions.This is despite Canada's claim that the information about the alleged Indian involvement in the killing of Nijjar came from a Five Eyes partner.

**Canada briefs Five Eyes partners**

Following the latest developments, Trudeau said his government has shared with its Five Eyes partners all the information they have related to the allegations of Indian officials' involvement in Nijjar's killing."From the beginning, as of last summer, we've worked closely with our Five Eyes partners, particularly with the United States, where they have gone through a similar pattern of behaviour from India in regard to an attempted extrajudicial killing," Trudeau said.

**What US said**

The US, while noting that the allegations are serious, stated that India is a strong partner."We have made clear that the allegations are ex-



tremely serious, and they need to be taken seriously, and we've wanted to see the government of India cooperate with Canada in its investigation. Obviously, they have not chosen that path," US State Department spokesman Matthew Miller told reporters, while adding that India continues to be "an incredibly strong partner of the United States."

**How New Zealand PM reacted**

New Zealand Foreign Minister Winston Peters also made only a brief mention, saying that the allegations, "if proven, would be very concerning."

Dolby ATMOS

రాయల్ స్పోర్ట్స్

# స్పాన్సర్‌షిప్‌లపై బాబర్ అజామ్ ఎఫెక్ట్.. పీసీబీని హెచ్చరించిన రమీజ్ రజా



ఇంగ్లాండ్‌తో రెండు టెస్టులకు పాకిస్థాన్ స్టార్ క్రికెటర్ బాబర్ అజామ్‌ను పక్కనపెట్టడంపై తీవ్ర చర్చ జరుగుతోంది. సెలక్షన్ కమిటీ తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు మాజీలు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ఇది దేశ క్రికెట్‌కు మంచిది కాదని హితవు పలుకుతున్నారు. పాక్ మాజీ దిగ్గజం రమీజ్ రజా కూడా సెలక్షన్ కమిటీ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తంచేశాడు. పాక్ క్రికెట్‌కు అతడో బ్రాండ్ అని.. ఇది స్పాన్సర్‌షిప్‌లపై కూడా ప్రభావం చూపిస్తుందని పీసీబీని హెచ్చరించాడు. "జట్టులో బాబర్ అజామ్ లేకపోవడం సమంజసం కాదు. ఎందుకంటే అతడు టీమ్‌లో ముఖ్యమైన ఆటగాడు మాత్రమే కాదు.. పాకిస్థాన్ క్రికెట్‌కు డబ్బును అదించే బ్రాండ్ కూడా. ఇది కొత్త సెలక్టర్ల అనాలోచిత చర్య. బాబర్‌కు విశ్రాంతి అవసరమనేది సాధారణ అభిప్రాయం. కానీ.. అతడిని జట్టు నుంచి పూర్తిగా పక్కనపెట్టారు" అని రమీజ్ రజా ఓ క్రీడా ఛానల్‌తో మాట్లాడుతూ అన్నాడు. పాకిస్థాన్ జట్టు నుంచి బాబర్ ఒక్కడినే తొలగించలేదు. షాహిన్‌షా అఫ్రిది, నషీమ్ షాలు కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొన్నారని రమీజ్ రజా పేర్కొన్నాడు. వీరు ముగ్గురూ లేకపోవడంతో ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు తుది జట్టులో స్టార్ ఆటగాళ్లు లేకుండా పోయారన్నాడు. జట్టు స్పాన్సర్‌షిప్ కోణంలో కూడా ఇది మంచిది కాదన్నాడు. "ప్రస్తుతం పాక్ జట్టులో స్టార్ ఆటగాళు ఎవరూ నాకు కనిపించడం లేదు. స్పాన్సర్లు కూడా కొంచెం జాగ్రత్తగా ఉన్నారు. ఎందుకంటే పాకిస్థాన్ మ్యాచ్‌ల్లో వరుసగా ఓడిపోతోంది. మరోవైపు ఈ టెస్టు జట్టులో రియల్ సూపర్ స్టార్లు ఎవరూ లేరు" అని పేర్కొన్నాడు. జట్టులో స్టార్ ఆటగాళ్లు లేకపోవడంపై జట్టు కెప్టెన్ షాన్ మసూద్ కూడా స్పందించాడు. రెండో టెస్టు టాస్ సమయంలో మాట్లాడుతూ.. ముగ్గురు ఆటగాళ్లు లేని లోటుపై స్పందించాడు. కొన్ని విషయాలు తన నియంత్రణకు మించినవని అంగీకరించాడు. మైదానంలో మనం చేసే పనిని మనం నియంత్రించగలం అని చెప్పాడు. అయితే.. తాము సానుకూల అంశాలతోనే ముందుకువెళ్తామని చెప్పాడు.

**బాబర్ ప్లేస్‌లో వచ్చి.. సెంచరీ బాది..**

ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు జట్టులో బాబర్ అజామ్ స్థానంలో వచ్చిన కమ్రాన్ గులామ్ తన అరంగేట్ర మ్యాచ్‌లోనే అద్భుత ప్రదర్శన చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ (118) తో సత్తా చాటాడం విశేషం. దీంతో పాకిస్థాన్ గౌరవప్రదమైన స్కోరుకు చేరుకోగలిగింది. ఈనేపథ్యంలో కమ్రాన్ గులామ్ ఆటతీరుపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. మరోవైపు గతంలో పీఎస్‌ఎల్ మ్యాచ్‌లో కమ్రాన్ గులామ్‌ను బౌలర్ హారిస్ రవూఫ్ చెంపదెబ్బ కొట్టిన వీడియో ఒకటి ప్రస్తుతం వైరలవుతోంది. వికెట్ తీసిన అనంతరం సంబరాలు చేసుకుంటూ రవూఫ్.. తన జట్టు ఆటగాడైన కమ్రాన్‌ను చెంపదెబ్బ కొట్టాడు. ఆ తర్వాత గులామ్ నవ్వుతూ కనిపించి ఆ విషయాన్ని తేలికపర్చాడు. అప్పుడు రవూఫ్ ప్రవర్తనపై పలువురు మండిపడుతున్నారు.

# వదలని గాయాల బెడద.. స్టార్ పేసర్ షమీ పునరాగమనం ఎప్పుడో?

"షమీ విషయంలో మేం రిస్క్ తీసుకోదల్చుకోవడం లేదు. అతడిని ఆస్ట్రేలియా పర్యటనకు తీసుకెళ్లడం కష్టమే. వందశాతం ఫిట్‌నెస్‌తో అతడు ఉండాలనేదే మా ఆకాంక్ష. మోకాలిలో గాయం మళ్లీ తిరగబెట్టింది" – షమీ గురించి భారత కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన వ్యాఖ్యలివి. వన్డే ప్రపంచకప్‌లో ఆలస్యంగా తుది జట్టులోకి వచ్చిన షమీ (%వాష్టుఎఱ%) టాప్ వికెట్ టేకర్‌గా నిలుస్తాడని ఎవరూ ఊహించలేదు. ఐసీసీ టోర్నీలంటేనే చెలరేగిపోయే ఈ స్టార్ పేసర్‌ను మోకాలి గాయం ఇబ్బందిపెడుతోంది. ఆ ప్రపంచ కప్ తర్వాత శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకున్న షమీ.. రంజీ బరిలోకి దిగుతానని ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో ఫిట్‌నెస్‌ను సాధించి కనీసం న్యూజిలాండ్‌తో సిరీస్‌కైనా వద్దామని భావించాడు. తీరా సిద్ధమై వస్తుండగా.. తన గాయం మళ్లీ తిరగబెట్టింది. కివీస్‌తో సిరీస్‌తోనే కాకుండా ఆస్ట్రేలియా పర్యటనకూ కష్టమేనని తేలిపోయింది. అతడు పునరాగమనం ఎప్పుడు చేస్తాడు? బీసీసీఐ వైద్యబృందం ఏం చేస్తుందనేది అభిమానుల నుంచి వస్తున్న ప్రశ్న.

**వాపు రావడంతోనే..:** దాదాపు 10 నెలల తర్వాత మైదానంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైన షమీకి అనుకోని రీతిలో అవాంతరం ఎదురైంది. ప్రాక్టీస్ చేస్తున్నప్పుడే మోకాలిలో వాపు వచ్చినట్లు గుర్తించారు. వెంటనే దానిని బీసీసీఐ వైద్య బృందం నిశితంగా పరిశీలించింది. జాతీయ క్రికెట్ అకాడమీకి పంపి వైద్య పరీక్షలు చేయించింది. 34 ఏళ్ల షమీ వంద శాతం ఫిట్‌నెస్‌తో లేడని తేలింది. ఫిజియో, వైద్యులతో కలిసి షమీ తీవ్రంగా శ్రమిస్తున్నాడని రోహిత్ వెల్లడించాడు. దురదృష్టవశాత్తూ గాయం మళ్లీ తిరగబెట్టడంతో మైదానానికి దూరం కావాల్సివస్తోంది. అయితే, ఇప్పటివరకు బీసీసీఐ మాత్రం అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువరించలేదు. ఎప్పటికి కోలుకుంటాడు? ఎప్పుడు మళ్లీ ఆడతాడు? అనే ప్రశ్నలకు ఆ ప్రకటన తర్వాతే సమాధానం దొరికే అవకాశం ఉంది. వైద్యబృందం మాత్రం తీవ్రంగానే కష్టపడుతోంది. షమీని త్వరగా సిద్ధం చేసే విషయంలో ఏమాత్రం అలసత్వం వహించడం లేదు.

**బుమ్రాతో షమీ కలిస్తే..:** భారత్‌కు పేస్ బౌలింగ్ ఆప్షన్లు తక్కువేం లేవు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌తోపాటు యువ బౌలర్ ఆకాశ్‌దీప్ ఉన్నాడు. బంగ్లాదేశ్‌తో సిరీస్‌లో అదరగొట్టారు. అయితే, ఆసీస్ పర్యటనలో మాత్రం కనీసం నలుగురు స్పెషలిస్ట్ పేసర్లు ఉంటేనే వర్కౌట్ అవుతుందనేది క్రికెట్ విశ్లేషకుల వాదన. షమీ కూడా జట్టుతోపాటు చేరితే పేస్ విభాగం మరింత దుర్భేద్యంగా మారేది. ఆస్ట్రేలియా పిచ్‌లపై కట్టుదిట్టంగా బంతులేసే షమీ మరింత ప్రమాదకరంగా మారేవాడు. షమీకి ఆసీస్‌లో మంచి రికార్డే ఉంది. కేవలం 8 టెస్టుల్లోనే 37 వికెట్లు పడగొట్టాడు. అక్కడి గడ్డపై హ్యాట్రిక్ కొట్టాలనే లక్ష్యంతో ఉన్న భారత్‌కు షమీ గైర్హాజరు ఇబ్బందికరంగా మారే అవకాశం లేకపోలేదని క్రికెట్ విశ్లేషకుల మాట.

**పోటీ తీవ్రం:** భారత జట్టు నుంచి ఒక్కసారి బయటకువెళ్తే.. మళ్లీ తిరిగి రావాలంటే సులువేం కాదు. ఇందులో రెండు అంశాలు కీలకపాత్ర పోషిస్తాయి. ఆ ఆటగాడు ఉంటేనే మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా గెలుస్తుందనే పరిస్థితి ఒకటి కాగా.. ఆ ప్లేయర్‌కు పోటీనిచ్చే కుర్రాళ్లు ఫామ్‌లో లేకపోవడం రెండో కారణం. కానీ, ఈ రెండు పరిస్థితుల్లో భారత్ లేదనేది అందరికీ తెలిసిన విషయమే. యువ క్రికెటర్లు తమ అవకాశాల కోసం కాచుకొని ఉన్నారు. ఈ రేసులో ఎంతటి సీనియర్‌తోనైనా పోటీపడేందుకు సిద్ధంగా ఉన్నారనేది ఇప్పుడు టీమ్‌ఇండియాను చూస్తే అర్థమవుతోంది. మరోవైపు ప్రధాన కోచ్ గౌతమ్‌గంభీర్ కుర్రాళ్లకు ఎక్కువ అవకాశాలు ఇచ్చేందుకు ముందుంటాడు. అలాగని సీనియారిటీని పూర్తిగా పక్కన పెట్టేయడు. అయితే, షమీ మళ్లీ జాతీయజట్టులోకి రావాలంటే గాయం నుంచి కోలుకున్న తర్వాత దేశవాళీ క్రికెట్‌లో తన సత్తా ఏంటో నిరూపించుకోవాలి.

# బేబమ్మకు అనిరుధ్ లవ్‌లీ గిఫ్ట్




సినీ రంగంలో ఇప్పుడున్న పోటీ కారణంగా స్టార్ హీరోయిన్లుగా మారాలంటే చాలా కష్టం అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కానీ, కొందరు మాత్రం కెరీర్ మొదలెట్టిన కొత్తలోనే సంచలనంగా మారిపోతున్నారు. అలాంటి వారిలో క్యూట్ లేడీ కృతి శెట్టి ఒకరు. టాలీవుడ్‌లోకి అడుగు పెట్టిన చాలా తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన ఈ పిల్ల.. ఎన్నో ఆఫర్లను అందుకుని సత్తా చాటుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ఆరంభంలోనే హ్యాట్రిక్ హిట్లను అందుకున్న కృతి శెట్టి.. ఆ తర్వాత మాత్రం వరుస ఫ్లాపులతో ఇబ్బంది పడింది. దీంతో ఇప్పుడు పెద్దగా అవకాశాలను సొంతం చేసుకోలేకపోతోంది. ఫలితంగా వేరే ఇండస్ట్రీల వైపు చూస్తోంది. ఈ పరిస్థితుల్లోనే ఇప్పుడు కృతి శెట్టి తమిళంలో 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సినిమాలో నటిస్తోంది. 'లవ్ టుడే' చిత్రంతో హీరోగా మారిన దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీనే 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రం యూత్‌ను ఆకట్టుకునే కంటెంట్‌తో తెరకెక్కుతోంది. దీంతో ఈ సినిమా ఆరంభంలోనే అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ చిత్రం ద్వారానే కృతి శెట్టి తమిళంలోకి హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. ప్రేమ కోసం టైం ట్రావెల్ చేసే వ్యక్తి కథతో తెరకెక్కుతోన్న 'లవ్ ఇన్యూరెన్స్ కంపెనీ' సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పటికే మొదలు పెట్టేశారు. ముఖ్యంగా దీని నుంచి హీరో ఫస్ట్ లుక్‌తో పాటు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తోన్న ఎస్‌జే సూర్య లుక్‌ను కూడా మేకర్స్ రివీల్ చేశారు. వీటికి మంచి రెస్పాన్స్ లభించడంతో ఇప్పుడు ఈ చిత్రం నుంచి అదిరిపోయే లవ్ సాంగ్‌ను విడుదల చేశారు. ప్రదీప్ రంగనాథన్ – కృతి శెట్టి జంటగా నటిస్తోన్న 'లవ్ ఇన్యూరెన్స్ కంపెనీ' మూవీ నుంచి 'ధీమా ధీమా' అంటూ సాగే ఫీల్ గుడ్ లవ్ సాంగ్‌ను వదిలారు. దీనికి విఘ్నేష్ శివన్ లిరిక్స్ అందించగా.. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుథ్ రవిచందర్ కంపోజ్ చేయడంతో పాటు స్వరాన్ని అందించాడు. ఇక, ఈ పాట డిఫరెంట్ థీమ్‌తో వచ్చింది. ట్యూన్ కూడా వినసొంపుగా ఉండడంతో దీనికి భారీ స్థాయిలో రెస్పాన్స్ లభిస్తోంది. 'లవ్ ఇన్యూరెన్స్ కంపెనీ' సినిమాను రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై నయనతార, లలిత్ కుమార్, విష్ణు కుమార్‌లు నిర్మిస్తున్నారు. ఇందులో ఎస్‌జే సూర్య, యోగి బాబు, మిస్కిన్, సీమన్ తదితరులు నటిస్తున్నారు. వాస్తవానికి ఈ చిత్రానికి 'ఎల్‌ఐసీ' అనే టైటిల్ పెట్టగా.. అప్పుడు అభ్యంతరాలు వచ్చాయి. దీంతో దీన్ని 'ఎల్‌ఐకే' అని మార్చిన విషయం తెలిసిందే.

# జెర్సీ డైరెక్టర్ 'మ్యాజిక్'.. మంచి డేట్ పట్టేశారు




ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో మరో వైవిధ్యభరిత చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. 'జెర్సీ' తో విమర్శకుల ప్రశంసలు అందుకున్న గౌతమ్, ఇప్పుడు 'మ్యాజిక్' అనే మ్యూజికల్ డ్రామాతో కొత్త అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 21, 2024న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. 'మ్యాజిక్' ఒక మ్యూజికల్ డ్రామా, ఇందులో నూతన నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా కథ యువతను ఆకట్టుకునే విధంగా రూపొందించబడింది. నాలుగురు టీనేజర్లు తమ కాలేజీ ఫెస్ట్ కోసం స్వయంగా ఒక పాటను కంపోజ్ చేయాలని భావిస్తారు. ఈ ప్రయత్నం వారిలో వచ్చే భావోద్వేగాలు, సవాళ్లు, స్నేహం, కలలు అన్ని కలిపి ఒక అందమైన ప్రయాణంలా సాగుతుంది. తమ కలను నెరవేర్చుకోవడానికి చేసే ప్రయత్నాలు ఎలాంటి మ్యాజిక్ ను క్రియేట్ చేస్తుందో అనే పాయింట్ తో ఈ కథను చూపించబోతున్నారు. ఈ సినిమాకి మరో ప్రధాన ఆకర్షణ అనిరుథ్ రవిచందర్ అందించే సంగీతం. పాన్ ఇండియా స్థాయిలో విజయాలు అందుకున్న అనిరుథ్, ఈ చిత్రానికి ప్రత్యేకమైన ట్యూన్స్ కంపోజ్ చేశారు. ఆయన సంగీతం ఈ చిత్రానికి కీలకమైన ఎమోషన్స్ కు ప్రాణం పోస్తుందని చిత్ర బృందం చెబుతోంది. అనిరుథ్ పుట్టినరోజు సందర్భంగా, ఈ చిత్ర విడుదల తేదీని ప్రకటిస్తూ విడుదల చేసిన పోస్టర్ కూడా అభిమానులను ఆకట్టుకుంది. ఈ సినిమాకు ఆయన సంగీతం ప్రేక్షకులను థియేటర్లో మాయ చేసే అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకం ఉంది. ఈ చిత్రానికి అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తుండగా, ప్రముఖ ఛాయాగ్రాహకుడు గిరీష్ గంగాధరన్ కెమెరా బాధ్యతలను చేపట్టారు. ఈ టీం ప్రేక్షకులకు మరపురాని అనుభవం ఇవ్వడంలో భాగమవుతారని నిర్మాతలు చెబుతున్నారు. థియేట్రికల్ అనుభవాన్ని మరింత అద్భుతంగా మలచడానికి సాంకేతిక నిపుణుల ప్రతి పని ప్రత్యేకంగా నిలవనుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, వైవిధ్యభరిత చిత్రాలను రూపొందిస్తూ, యువ ప్రతిభను ప్రోత్సహించడం లో ముందున్న సంస్థగా పేరుగాంచింది. భారీ బడ్జెట్ చిత్రాలతో పాటు, ప్రయోగాత్మక చిత్రాలకు సైతం ఈ సంస్థ పెద్ద పీట వేస్తోంది. 'మ్యాజిక్' కూడా అదే కోవలో తెరకెక్కుతోంది. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబర్ 21న విడుదల కానున్న 'మ్యాజిక్' చిత్రం, క్రిస్మస్ సెలవుల్లో కుటుంబాలు మరియు యువతను థియేటర్లకు ఆకర్షించే అవకాశం ఉంది.

# 'గగన మార్గన్': విజయ్ ఆంటోనీ మరో థ్రిల్లర్ కంటెంట్



విభిన్నమైన కథలు, విస్మయపరిచే నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వచ్చిన విజయ్ ఆంటోనీ ఇప్పుడు మరో సస్పెన్స్ థ్రిల్లర్‌కి తెరలేపుతున్నాడు. ఈసారి డిటెక్టివ్ ఫిక్షన్ నేపథ్యంలో సాగే ఓ ఉత్కంఠభరితమైన మర్డర్ మిస్టరీ–క్రైమ్ థ్రిల్లర్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. విజయ్ ఆంటోనీ ఫిలిమ్స్ కార్పొరేషన్ నిర్మిస్తోన్న ఈ చిత్రాన్ని మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. లియో జాన్ పాల్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రానికి 'గగన మార్గన్' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. సిద్ధార్ నిఘంటువులో ఈ పదానికి "గగనాన్ని దాటుకుని ప్రయాణించే వ్యక్తి" అనే అర్థం ఉంది. టైటిల్ వినిపించినప్పుడే ఇది సాధారణ కథ కాకుండా విలక్షణమైన కథనం కానుందని తెలుస్తోంది. ఇక ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసిన మేకర్స్ ఆడియెన్స్ దృష్టిని ఆకర్షించారు. విజయ్ ఆంటోనీ ఈ పోస్టర్ గాయాలతో ఉన్న గంభీరమైన లుక్‌లో కనిపిస్తున్నాడు. అందులోనే సముద్ర గర్భంలో అండర్‌వాటర్ స్టిల్ కూడా విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచారు. లియో జాన్ పాల్ టాలెంటెడ్ ఎడిటర్‌గా అనేక విజయవంతమైన చిత్రాలకు పనిచేసి ప్రేక్షకుల గుండెల్లో తనదైన గుర్తింపు తెచ్చుకున్నాడు. అట్టకత్తి, సూదు కావ్వుం, ఇంద్రు నేట్రు నాళై, మయావన్ వంటి హిట్ చిత్రాలకు ఎడిటింగ్ చేసిన లియో, ఇప్పుడు ఈ సినిమా ద్వారా డైరెక్టర్‌గా మారడం విశేషం. 2013లో 'ఇధర్కుతానే ఆసైపట్టై బాలకుమారా' సినిమాకు ఉత్తమ ఎడిటర్‌గా తమిళనాడు రాష్ట్ర అవార్డు అందుకున్నాడు. సినిమాలో సముద్రఖని, మహానటి శంకర్, పృథికా, బ్రిగిడా, వినోద్ సాగర్, అజయ్ దిషాన్, దీప్షిఖా, కళక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగరం నటరాజన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. విజయ్ ఆంటోనీ ఎప్పటిలాగే సినిమాకు సంగీతం అందించడంతో పాటు, ఈ ప్రాజెక్ట్‌లో మరింత క్రియేటివ్ రోల్స్‌లో పని చేస్తున్నాడు. ఈ చిత్రానికి యువా ఎస్ సినిమాటోగ్రాఫర్‌గా, రాజా ఎ ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. అత్యంత నైపుణ్యం ఉన్న ఈ టెక్నికల్ టీమ్ సినిమాలో అధునాతన విజువల్ ఎఫెక్ట్స్‌ను వినియోగించి ప్రేక్షకులకు ఓ కొత్త అనుభవం అందించనుంది. ప్రత్యేకంగా ముంబై సముద్రంలో చిత్రీకరించిన అండర్‌వాటర్ సన్నివేశాలు కథలో కీలకంగా నిలుస్తాయట. 'గగన మార్గన్' ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యేలా, కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రంగా రూపొందుతోంది. థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోన్న ఈ సినిమా విజయ్ ఆంటోనీ నుంచి మరో సూపర్ హిట్‌గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే సినిమా విడుదలపై మరొక అప్డేట్ ఇవ్వనున్నారు.

రాయల్ సినిమా

# ప్రభాస్ బర్త్‌డే స్పెషల్‌గా డిజాస్టర్ మూవీ రీ-రిలీజ్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అక్టోబర్ 23న తన 45వ పుట్టినరోజును జరుపుకోనున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా డార్లింగ్ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున సంబరాలు చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అభిమానుల ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేయడానికి, ప్రభాస్ నటిస్తున్న సినిమాల నుంచి క్రేజీ అప్డేట్లు రాబోతున్నాయి. అదే సమయంలో రెబల్ స్టార్ చిత్రాలను రీ–రిలీజ్ చేస్తున్నారు. అయితే ఈ మూవీస్ ప్లానింగ్ విషయంలో ఫ్యాన్స్ నిరుత్సాహానికి గురవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ బర్త్ డే స్పెషల్ గా అక్టోబర్ 22న 'మిస్టర్ పర్ఫెక్ట్' మూవీని రీ–రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ సోషల్ మీడియాలో ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టింది. ఆల్రెడీ కొన్ని ఏరియాల్లో బుకింగ్స్ కూడా స్టార్ట్ అయినట్లు తెలిపింది. అక్టోబరు 23న ప్రభాస్ డెబ్యూ మూవీ 'ఈశ్వర్' ను 4Kలో గ్రాండ్ గా రీ–రిలీజ్ చేస్తున్నారు. దీని కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో 60 అడుగుల కట్ ఔట్ పెట్టాలని చూస్తున్నారు. ఇక అక్టోబర్ 19, 20 తేదీల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో 'సలార్' సినిమా స్పెషల్ షోలు వేస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబరు 23న 'రెబల్'4Kమూవీని మళ్ళీ థియేటర్లలోకి తీసుకురానున్నట్లు నిర్మాత, ఎగ్జిబిటర్ నట్టి కుమార్ ప్రకటించారు. 22వ తేదీ రాత్రి నుంచే స్పెషల్ షోలు వేయబోతున్నట్లు తెలిపారు. అయితే ఈ మూవీ రీరిలీజ్ పై ప్రభాస్ అభిమానులు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. దీనిపై ఎక్స్ లో కామెంట్ల రూపంలో తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాఘవ లారెన్స్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటించిన మాస్ యాక్షన్ మూవీ 'రెబల్'. 2012లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా మారింది. అలాంటి సినిమాని నట్టి కుమార్ గతంలో 4K రిజల్యూషన్ లో రీ–రిలీజ్ చేశారు. దీనికి జనాలను నుంచి ఆశించిన స్థాయిలో రెస్పాన్స్ రాలేదు. దీంతో ఇతర హీరోల ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ప్రభాస్ అభిమానులను దారుణంగా ట్రోల్ చేశారు. ఇప్పుడు మళ్ళీ అదే చిత్రాన్ని ప్రభాస్ బర్త్ డే స్పెషల్ గా రీ–రిలీజ్ చేస్తుండటంపై ఫ్యాన్స్ నుంచి నెగిటివ్ కామెంట్స్ వస్తున్నాయి. స్టార్ హీరోల పుట్టినరోజు సందర్భంగా తమ కెరీర్ లో ప్రత్యేకంగా నిలిచిపోయిన సినిమాలను రీరిలీజ్ చేయడం అనేది టాలీవుడ్ లో ట్రెండ్ గా కొనసాగుతోంది. మామూలుగా అయితే అందరు బ్లాక్ బస్టర్ సినిమాలను, కల్ట్ క్లాసిక్ చిత్రాలను విడుదల చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. కానీ ఇక్కడ ప్రభాస్ బర్త్ డేకి ఒకేసారి నాలుగు సినిమాలు రీ–రిలీజ్ చేస్తుండటం, వాటిల్లో ఒక డిజాస్టర్ మూవీ కూడా ఉండటం గమనార్హం. ఏదేమైనా ప్రభాస్ క్రేజ్ ను క్యాష్ చేసుకోవాలని, ప్లానింగ్ లేకుండా ఇలా మూడు నాలుగు సినిమాలను రీ–రిలీజ్ చేయడం సరికాదని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. డార్లింగ్ బర్త్ డేని గ్రాండ్ గా సెలబ్రేట్ చేయాలని అనుకున్నప్పటికీ, వరుసగా ఇన్ని సినిమాలు వదలడం వల్ల బాక్సాఫీస్ వద్ద ఏ చిత్రానికి కూడా ఆశించిన మేర వసూళ్లు ఉండవని అంటున్నారు. ఇది తమని ట్రోల్ చేయడానికి యాంటీ ఫ్యాన్స్ కు అవకాశం కల్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పృథ్వీరాజ్ రోల్ ఎలా ఉండబోతోందంటే..

ఇండియా వ్యాప్తంగా ఉన్న అన్ని సినిమా పరిశ్రమల నుంచి సీక్వెల్ మూవీలు గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా రూపొందుతోన్నాయి. ముఖ్యంగా కొంత కాలం క్రితం వచ్చి సూపర్ హిట్ అయిన చిత్రాలకు కొనసాగింపుగా ప్రాజెక్టులు రెడీ అవుతున్నాయి. అలాంటి సినిమాల్లో 'L2: ఎంపురాన్' ఒకటి. 2019లో విడుదలై భారీ విజయాన్ని అందుకున్న 'లూసీఫర్'కు ఇది సీక్వెల్‌గా రాబోతుంది. మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ ప్రధాన పాత్రలో.. ప్రముఖ నటుడు పృథ్వరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహించిన సినిమానే 'లూసీఫర్'. ఫుల్ లెంగ్త్ యాక్షన్ అండ్ ఎమోషనల్ కంటెంట్‌తో వచ్చిన ఈ చిత్రం అద్భుతమైన స్పందనను అందుకుంది. దీంతో అప్పుడే దీనికి సీక్వెల్‌ను రూపొందిస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. అప్పటి నుంచి దీనిపై కసరత్తు చేస్తూనే ఉన్నారు. సూపర్ హిట్ మూవీకి సీక్వెల్‌గా రాబోయే 'L2: ఎంపురాన్' మూవీపై అంచనాలు భారీ స్థాయిలో ఏర్పడ్డాయి. అందుకు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అంతేకాదు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ సైతం ఈ సినిమాను గతంలో కంటే హై రేంజ్ కంటెంట్‌తో తెరకెక్కిస్తున్నట్లు చెప్పాడు. దీంతో దీనిపై హైప్ మరింతగా పెరిగిపోతూనే ఉంటోంది. 'L2: ఎంపురాన్' మూవీకి సంబంధించిన షూటింగ్ చాలా వరకూ పూర్తి అయినప్పటికీ దీని నుంచి ప్రచార చిత్రాలు అంటే పోస్టర్లు, వీడియోలు, సాంగ్స్, ఫస్ట్ లుక్స్ పెద్దగా విడుదల కాలేదు. దీంతో ఫ్యాన్స్ నిరాశగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తూ, కీలక పాత్రను పోషిస్తోన్న పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజును పురస్కరించుకుని తాజాగా దీని నుంచి అతడి లుక్‌ను విడుదల చేశారు. 'L2: ఎంపురాన్' సినిమా నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్ చేతిలో గన్ పట్టుకుని స్టైలిష్ సోల్జర్ గెటప్‌తో కనిపించాడు. దీన్ని విడుదల చేసిన చిత్ర యూనిట్ 'జాయెద్ మసూద్.. దేవుడు విడిచిపెట్టాడు.. కానీ డెవిల్ పోషించాడు' అనే క్యాప్షన్ ఇచ్చింది. దీంతో 'లూసీఫర్' సినిమాలో మాదిరిగా కొన్ని సన్నివేశాలకే పరిమితం కాకుండా..

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com